

అసత్యంతో సాధించిన విజయం కంటే
సత్యంతో సాధించిన పరాజయమే మేలు
- మహాత్మా గాంధీ

# జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**
జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 67 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (7-11-2021) | పేజీలు : 8

/ janaswaramNEWS / 9642067900


## విశాఖ ఉక్కు కోసం...

# అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

- విశాఖ ఉక్కుకు మద్దతుగా స్టీల్ ప్లాంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభకు హాజరైన జనసేనాని
- వేలాదిగా తరలివచ్చిన జనసైనికులు
- ఎయిర్ పోర్టు నుంచి సభ ప్రాంగణం వరకు దారిపొడవునా పార్టీ జెండాలతో స్వాగతం పలికిన జనసందోహం
- రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా కలిసి నడుద్దాం
- విశాఖ సాధన చరిత్ర అందరికి తెలియాలి
- వారంలోగా కార్యాచరణపై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి
- జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ డిమాండ్



**విశాఖ, (జనస్వరం) :** విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవాలంటే వైసీపీ ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని ఆదివారం విశాఖ ఉక్కు కర్మాగారం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. వారం రోజులలోపు స్టీల్ ప్లాంట్ని ఎలా ఆపబోతున్నారో స్పష్టమైన ప్రకటన చేసి అఖిల పక్షం ద్వారా సమస్య తీవ్రతను కేంద్రానికి తెలియజేయాలన్నారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్ ప్రాంగణం నుంచి పిలుపు ఇచ్చారు. ఆదివారం సాయంత్రం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాంగణంలో నిర్వహించిన విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ – నిర్వాసితుల ఐక్య వేదికల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. విశాఖ విమానాశ్రయం నుంచి స్టీల్ ప్లాంట్ వరకూ వేలమందితో సాగిన ర్యాలీతో పవన్ కళ్యాణ్ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాంగణం నుంచి వైసీపీ నాయకులకు పిలుపు ఇస్తున్నాను. మీరు అఖిలపక్షాన్ని పిలవాలి. వారం రోజులలోపు ఒక స్పష్టమైన ప్రకటన ఇవ్వండి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై పార్లమెంటులో మాట్లాడుతాం. అవసరం అయితే కేంద్రం మీద పోరాడి ఒప్పించుకోవాలి. స్టీల్ ప్లాంట్ కి సొంత గనులు సాధించుకుంటామని చెప్పండి. అలా కాకుండా కల్లబొల్లి కబుర్లు చెబితే మాత్రం చూస్తూ ఊరుకోం. ఈ అంశాన్ని మీరు ముందుకు తీసుకువెళ్లపోతే

మిగతా 3లో...


వైసీపీ నాయకులు నవరత్నాల ఉంగరంతో కష్టాలు తీరిపోతాయంటున్నారు 4లో


ప్రజా మద్దతును చూసి ఓర్వలేకపోతున్నారు 5లో

గంజాయి సాగుపై ఉన్న శ్రద్ధ... రాష్ట్ర అభివృద్ధిపై లేదు 6లో

చెరకు రైతుల బాధలను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోదు? 7లో


## ప్రభుత్వం పెట్రో భారం ఎప్పుడు తగ్గిస్తుంది?

**- జనసేనపార్టీ పీఏసీ ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్**



**అమరావతి, (జనస్వరం) :** ఇటీవల పెట్రోలు, డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం వ్యాట్ ను కొంత మేరకు తగ్గించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ తరహాలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా పెట్రో ఉత్పత్తులపై తన వాటా వ్యాట్ను తగ్గిస్తుందని అందరూ ఎదురు చూస్తుంటే ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కనీసం అలాంటి ఆలోచనైనా చేస్తుందా? కేంద్ర ప్రభుత్వం లీటరు పెట్రోలుపై రూ.5 లీటర్ డీజిల్ మీద రూ.10 చొప్పున తగ్గించింది. కేంద్రం బాటలోనే ఇప్పటికే పలు రాష్ట్రాలు తమ వాటా పన్నులను తగ్గిస్తున్నాయి. అస్సాం, త్రిపుర, కర్ణాటక, మణిపూర్, గుజరాత్, గోవా రాష్ట్రాలు రూ.7 వంతున, ఒడిశా రూ.3 చొప్పున తగ్గించాయి. ఈ విధమైన తగ్గింపు వాహనదారులకు

మిగతా 2లో...

## రైతుల పక్షాన పోరాడితే అరెస్టులా..?

**జనసేన నాయకులు త్యాడా రామకృష్ణారావు**



**విజయనగరం, (జనస్వరం) :** లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ బాధితులకు అండగా నిలబడేందుకు జిల్లావ్యాప్తంగా అక్కడకు వెళుతున్న జనసేన నాయకులను, కార్యకర్తలను, పోలీసుల హౌస్ అరెస్ట్, అక్రమ అరెస్టులు చేయడాన్ని ఖండిస్తూ కలెక్టర్ ఆఫీస్ వద్ద శాంతియుత నిరసన తెలిపి, అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇద్దామని వెళ్లిన విజయనగరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత

మిగతా 2లో...

## ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలు అర్థరహితం

**పెందుర్తి జనసేన నాయకులు వబ్బిన జనార్ధన్ శ్రీకాంత్**



**పెందుర్తి, (జనస్వరం) :** పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ పార్టీ కార్యాలయం నందు పెందుర్తి నియోజకవర్గ నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉక్కు కార్మికులు, నిర్వాసితులు ఆహ్వానం మేరకు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాన్ని మరింత బలం చేకూర్చేలాగా అధికార ప్రభుత్వాన్ని అఖిలపక్షం పెట్టమని కోరగా స్థానిక అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ సభ సూచనలు తప్పుదోవ పెట్టేవిధంగా వ్యక్తిగత దూషణలకు వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. విశాఖపట్నం ఎమ్మెల్యే అయి ఉండి ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి అఖిలపక్షం పెట్టమని సూచన ఇవ్వకుండా పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత దూషణలు చేయడం ఏంటని అని, పవన్ కళ్యాణ్‌పై పాచి మాటలు మాట్లాడినందుకుగాను

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## ప్రభుత్వం పెట్రో భారం ఎప్పుడు తగ్గిస్తుంది?

ఎంతో ఊరట కలిగిస్తుంది. ఆ విధంగా చేయాలనే ఆలోచన ఉందా లేదా? ఉంటే ఏ మేరకు రాష్ట్రం వాటా పన్ను తగ్గిస్తారో ప్రభుత్వం ప్రజలకు తెలియచేయాలి. ఇప్పటికే వ్యాట్ తోపాటు అదనపు పన్ను, సెస్సులను రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తోంది. రోడ్ సెస్ పేరుతో ఇప్పటికే వందల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసింది. ప్రయోజనం ఏమిటి? కిలో మీటరు రోడ్డును కూడా అభివృద్ధి కాదు కదా మరమ్మతు కూడా చేయలేకపోయారు. ఈ స్థాయి పన్నులు, సెస్సులు చెల్లించినా ప్రజలకు ఏ భారం తప్పడం లేదు. కేంద్రం బాటలో ఇతర రాష్ట్రాల మాదిరే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా పెట్రోలు, డీజిల్ మీద వ్యాట్ తగ్గించాలి. లేని పక్షంలో వైసీపీ ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తాం" అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## రైతుల పక్షాన పోరాడితే అరెస్టులా..?

అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు), చెల్లూరి ముత్యాల నాయుడు, లోపింటి కళ్యాణ్, దాసరి యోగేష్ లను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి వన్‌టౌన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ రైతుల పక్షాన పోరాడితే అరెస్టులు చేసి ఉద్యమాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నించడం సరికాదన్నారు. చెరుకు రైతులకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమములో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్

## వ్యాఖ్యలు అర్థరహితం

హార్పిక్ బాత్రూం క్లీనర్‌ను మీ ఇంటికి పోస్ట్ ద్వారా పంపిస్తాము నోరు కడుక్కోమనీ సూచిస్తూ! మరొక్కసారి ఇటువంటి మాటలు మాట్లాడితే మీ ఇంటికి వచ్చి జనసైనికులు వీరమహిళలు మీ నోటిని శుభ్రం చేస్తామని హెచ్చరించారు. అలాగే మీ నాన్న స్వర్గీయ గుడివాడ గురునాధరావు కాంగ్రెస్ పార్టీలో విలువలతో రాజకీయం చేస్తే మరణానంతరం మీరు మీ తల్లి ఎమ్మెల్యే కోసం టిడిపిలో జాయిన్ అయ్యారు, అప్పుడు మీ తల్లి ఓటమి కూడా చెందారు, మీరు కార్పొరేటర్ గా గెలిచి టీడీపీలో చంద్రబాబునాయుడుని భుజాలకెత్తుకొని తిరిగారు. మరలా మీరు టీడీపీని వదిలేసి వైసీపీలో జాయిన్ అయ్యి అనకాపల్లి ఎంపీగా ఓడిపోవడం కూడా జరిగింది. అధికారం కోసం పార్టీలు మార్చే మీరు మీ కుటుంబం స్థిరత్వం కోసం, ఓటమి కోసం పవన్ కళ్యాణ్ కోసం మాట్లాడతారా! ఒక్కసారి చరిత్ర చూసుకోండి. రైల్వే జోన్ కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరు విశాఖపట్నంలో సందుల్లో తిరిగిన విషయాన్ని మీరు మర్చిపోయారా! విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం కూడా మీరు పాదయాత్ర చేసి ప్రజలను మభ్యపెడుతున్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు మద్యపాన నిషేధం అని చెప్పి ఇప్పుడు మద్యం షాపులు జగన్ రెడ్డి తెరిచి జగన్ రెడ్డి పరిశ్రమలో తయారైన మద్యాన్ని ప్రభుత్వం తరపున అమ్మి ఆదాయ మార్గంగా ఎంచుకుని ప్రజలు పిడుస్తున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని చెప్పి జాబ్ క్యాలెండర్‌లో మోసం చేశారు. మీపై మాకు నమ్మకం లేదని పవన్ కళ్యాణ్ చెప్పగా మీరు ఇప్పుడు నిజాయితీ నిబద్ధత కోసం పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తారా! పెందుర్తి ఎమ్మెల్యేగా మీ తల్లి, అనకాపల్లి ఎంపీగా మీరు ఓడిపోయి ఇప్పుడు ఎంపీగా గెలిచారు. మీ ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రం రిలీజ్ చేయగలవా? మీకు ఎంత ఆదాయం వస్తుంది రోజుకు ఎంత ఖర్చు పెడతారు ప్రజలకు చెప్పగలవా? అలాంటి నీవు సినీ ఇండస్ట్రీలో సంపదలో అగ్రగామిగా ఉన్న పవన్ కళ్యాణ్‌ని మీరు ప్రశ్నిస్తారా! మంత్రి కావాలంటే వెళ్లి జగన్ రెడ్డి కాలుని పీసుకోమని మీ నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించే ది లేదని, మరొక్కసారి ఆంధ్ర ప్రదేశ్, విశాఖపట్నం ప్రజలను మోసం చేసే విధంగా మాట్లాడవద్దని ప్రజలు మిమ్మల్ని గమనిస్తున్నారు. మీరు సీఎందగ్గరికి వెళ్లి అఖిలపక్షం పెట్టమని కోరాలని సూచించారు.

## ఎన్నికల సమన్వయానికి త్రిసభ్య కమిటీ

**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమన్వయానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముగ్గురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి, పార్టీ కార్యదర్శులు గంటా స్వరూప, బేతపూడి విజయ్ శేఖర్ ఇందులో సభ్యులుగా ఉన్నారు. ఈ త్రిసభ్య కమిటీ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో జనసేన పార్టీ తరపున పోటీ చేయదలచిన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణతోపాటు పోలింగ్ వరకూ అన్ని వ్యవహారాలు సమన్వయపరుస్తుంది. దరఖాస్తుదారుల వివరాలను ఈ కమిటీ పార్టీ అధ్యక్షుల వారికి తెలియచేస్తుంది.

## ఎడిటోరియల్

# "పాడెక్కిన టీడీపీ"




ప్రస్తుత తాజా రాజకీయ పరిస్థితులు చూసుకుంటే టీడీపీ పార్టీ పాతాళానికి పోతున్నట్టు అనిపిస్తోంది. అందుకు ఆ పార్టీ కీలక నేతలు చేస్తున్న వ్యాఖ్యలను బట్టి చూస్తే అర్థం అవు తోంది. ఒకసారి గతాన్ని చూస్తే తెలివైన వాడు అవకాశాల కోసం ఎదురుచూడడు, అవకాశాలను తనే సృష్టించుకుంటాడు. 1995 సం.లో ఆగస్టులో ఆంధ్రప్రదేశ్ ఒక్కసారిగా ఉలిక్కిపడి ంది. ఎందుకంటే రాత్రికి రాత్రే ప్రభుత్వ అధినేత మారిపోయాడు. ఎన్టీఆర్ లాంటి అత్యంత శక్తివంతమైన వ్యక్తిని గద్దె దించి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిపోయాడు. తరువాతి కాలంలో ఆ పరిణామాలు 'ఆగస్టు సంక్షోభం'గా చరిత్రకెక్కింది. లక్ష్మీపార్వతి బూచీగా చూపి ఎమ్మెల్యేలను కూడగట్టడం ఒక ఎత్తైతే సొంత కొడుకులను, కూతుళ్ళను కూడా తన వైపుకు లాక్కోవడం చంద్రబాబు చాణక్య నీతికి తార్కాణం. ఇలాంటి ప్రయత్నమే 84లో నాదెండ్ల భాస్కరరావు కూడా చేసారు కానీ ప్రజ లు అంగీకరించ లేదు. తిరిగి 'అన్నగారు' సీఎం కుర్చీ మీద కూర్చునేంత వరకు పోరా టం చేశారు. అప్పట్లో నాదెండ్లకు వ్యతిరేకంగా గవర్నర్ కు, రాష్ట్రపతికి అందిన టెలిగ్రాములు ఒక రికార్డు. కానీ ఈ సారి అలాంటిదేమి జరగలేదు. కారణం లక్ష్మీపార్వతిని అన్నగారు ద్వితీయ వివాహం చేసుకోవటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. కుటుంబం కూడా అన్నగారిని దూరం పెట్టారు. కానీ మన అన్నగారు సార్వత్రిక ఎన్నికల్లో తమ గెలుపుకు కారణం లక్ష్మీపార్వతి అని నమ్మారు. ఎవరి మాటలూ లెక్క చేయలేదు. ఐతే పార్టీలో రాను రాను లక్ష్మీ పార్వతి పెత్తనం ఎక్కువవుతోందని గ్రహించిన బాబు మెల్లగా అందరి మెదళ్లలో ఆమె పట్ల విద్వేషాన్ని ఇంజెక్ట్ చేసాడు.. అదృష్టవశాత్తు బాబు పన్నాగం ఫలించింది. ముఖ్యమంత్రి అయ్యాడు. థాంక్స్ టు వైస్రాయ్ హోటల్ ఎపిసోడ్. ప్రత్యర్థులు ఆ అధికార మార్పిడి పరిణామాలను 'వెన్నుపోటు' అంటారు. నిజా నికి ఆనాడు చంద్రబాబు అలాంటి నిర్ణయం తీసుకోకుంటే టీడీపి అనే రాజకీయ పార్టీ అప్పుడే కాలగర్భంలో కలిసిపోయేది. ముఖ్య మంత్రి అయ్యాక బాబు ముందుగా చేసిన పనేంటంటే సొంత వాళ్ళను దూరం పెట్టడం. పోర్టుఫోలియో పంపకాలలో తేడాలు రావడంతో ఎన్.హరికృష్ణ, డి. వెంకటేశ్వరరావు లాంటి వాళ్ళు ఆ గూటిలోంచి ఎగిరిపోయారు, బాల య్య సినిమాల్లో బిజీ. ఇంక పార్టీలో బాబు ఆడిందే ఆట, పాడిందే పాట. ఆ వెంటనే వచ్చి న 1999 సార్వత్రిక ఎన్నికల్లో బాబు అండ్ కో. బంపర్ మెజారిటీ తో గెలవడం ఎవరినీ ఆశ్చర్యానికి గురి చేయలేదు కారణం అభివృద్ధి, 'దీపం' వంటి పథకాలు. ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకో కున్నా హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చేసిన ఘనత చంద్రబాబుదే. ఇండియా టుడే వారి 'ఐటి ఇండియన్ ఆఫ్ ది మిలీనియం' పురస్కారంతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించినందుకు గానూ ఎకనామిక్ టైమ్స్ వారి 'బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు కూడా అందుకున్నారు. తనను తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి CEOగా అభివర్ణించుకునే వాడు బాబు. చంద్రబాబు పతనం కూడా మొదలైంది ఇక్కడ నుంచే. మెల్లగా తన లో దాగున్న నియంతృత్వ నైజాన్ని బయటపెట్టాడు. విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న రైతుల పై కాల్పులు జరిపించాడు. 'బషీర్ బాగ్' కాల్పులుగా చరిత్రకెక్కిన ఘట్టం అది. పవర్ మీన్స్ పాలిటిక్స్, పాలిటిక్స్ మీన్స్ బిజినెస్. తనను తాను చాలా నీతిమంతుడుగా చెప్పుకుంటాడు చంద్రబాబు. తెర ముందు తెర వెనుక ఆయన కనుసన్నల్లో జరిగిన అవినీతి గురించి ఆయనకు తప్ప అందరికీ తెలుసు. తన పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు చేసిన అవినీతి, కుంభకోణంలో ఆయన పాత్ర లేదు అంటే నమ్మలేం. ఇక్కడ ఒక ఆసక్తికరమైన అంశం ఏంటంటే బాబు మీద సుప్రీం న్యాయస్థానంలో ఎవరైనా కేస్ వేస్తే 'స్టే' అడగ డానికి ఒక లాయర్ రెడీగా ఉంటాడు అక్కడ. 2011/2012 సం. సమయంలో వై ఎస్ విజయమ్మ సుప్రీంలో బాబు మీద 11 ఆరోపణలతో కేస్ వేస్తే 'నాట్ బిఫోర్ మీ' (ప్లీస్ గూగుల్) అని జడ్జీలు తప్పుకున్నారు. చివరికి విజయమ్మ లాయర్ కోర్టుకి రావడం ఆలస్యం అయిందని ఆ పిటిషన్ కొట్టేశారు. నామా నాగేశ్వర రావు, సుజనా చౌదరి, మాగంటి మురళీమోహన్ వీళ్ళందరూ కోట్లకు పడగలెత్తింది బాబు హయాంలోనే, ప్రతిగా ఎన్నికల సమయంలో పార్టీకి వీళ్ళు ఆర్థిక వనరులు సమకూర్చే వాళ్ళు. ఐటీ రంగానికి ప్రాముఖ్యత ఇచ్చి వ్యవసాయం దండగ అని బాబు అన్నట్టు ప్రచారంలో ఉంది. అయితే అప్పట్లో ఐటీ రంగంలో రారాజుగా వెలుగొందుతున్న బెంగళూరు సిలికాన్ వ్యాలీని అధిగమించి హైటెక్ సిటీ సరికొత్త రికార్డ్ సృష్టించింది. కానీ ఇవేవీ 2004లో బాబు ఘోర పరాజయాన్ని ఆపలేకపోయాయి. కారణం ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. బంధుప్రీతి, వర్గ ప్రీతి ఉన్న వాళ్ళు తమ పతనాన్ని తామే శాసిస్తారు, బాబు విషయంలో కూడా ఇదే జరిగింది. పార్టీలో తన పెత్తనమే సాగాలి, తన వారసత్వమే కొనసాగాలన్న తాపత్రయంతో తెలుగు సరిగ్గా మాట్లాడటం కూడా రాని తన కొడుకుని తెర పైకి తీసుకొచ్చాడు. మరో వైపు తెలుగుదేశం శ్రేణులు తారక్ కోసం ఎదురుచూస్తున్నారు. టీడీపి రాజకీయం రానున్న రోజుల్లో రసదాయకంగా ఉండబోతోంది అనటంలో ఎటువంటి సందేహం లేదు. "ఎవరైనా తక్కువ కులంలో పుట్టాలనుకుంటారా" అని బహిరంగంగానే వ్యాఖ్యలు చేసి అభాసుపాలయ్యాడు బాబు. సహజంగానే కమ్మ కులం వాళ్లకు క్యాస్ట్ ఫీలింగ్ బాగా ఎక్కువ అని ఒక ప్రచారం (!) ఉంది. దాన్ని నిజం చేసేటట్టు బాలయ్య, చంద్రబాబు, చింతమనేని ఆ మధ్య చాలా సార్లు తమ కుల అహంకారం బయట పెట్టుకున్నారు. ప్రజలు చాలా తెలివైన వాళ్ళు అన్న సంగతి రాజకీయాల్లో ఉండే వారు మరువకూడదు. ఒకప్పుడు హైటెక్ సిఎంగా ఖ్యాతిగాంచిన బాబు ఇప్పుడు ఒక పెద్ద జీరో. కళ్యాణ్ లాంటి వాళ్ళ మద్దతు కోసం ఎదురు చూస్తున్న చకోర పక్షి. పొత్తులు లేకుండా ఒక్కసారి కూడా టిడిపి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయలేదన్న విషయం ఇక్కడ ప్రస్తావించాలి. "ఇప్పుడు రాజకీయంగా మార్పు అవసరం ఉందని నేను అనుకోవట్లేదు. చంద్రబాబు గారి పాలన చాలా బావుంది" అని 1999లో మెగా స్టార్ చిరంజీవి ప్రశంసించారంటే అప్పట్లో బాబు హవా అలా నడిచింది. ఏనాడూ రాజకీయ వ్యాఖ్యలు చేయని ఏఎన్ఆర్ లాంటి లెజెండ్ "ఈ సారి నా ఓటు బాబుకే" అని బహిరంగంగా ప్రకటించారు అప్పట్లో. గతమెంతో ఘనం అన్నట్టు.. రాబోయే రోజుల్లో బిల్ గేట్స్, బిల్ క్లింటన్‌తో దిగిన ఫోటోలు చూసుకుంటూ ఆ రోజుల్లో మరి అనుకుంటూ కాలం వెళ్ళదీయాల్సిందే బాబు. ప్రజల్లో పూర్తి వ్యతిరేకత వచ్చేసింది. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో హడావుడి తప్ప ఎక్కడా టిడిపి శ్రేణుల అలికిడి లేదు. ఇపుడు వారి సీట్ల సంఖ్య 23 కి పడిపోయేసరికి కాళ్ళు నేల మీద నడుస్తున్నాయి. 2014లో జనసేనపార్టీ మద్దతుతోనే గెలిచారు అనేది జగమెరిగిన సత్యం. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ వారికి ఎదురుతిరగడం, 2019 ఎన్నికల్లో పోటీ చేయడం చకా చకా జరిగిపోయాయి. ఇపుడు 2014 ఎన్నికల సీన్ ను రిపీట్ చేయాలని టీడీపీ నాయకులు తాపత్రయపడుతున్నారు. మళ్ళీ పవన్ కళ్యాణ్ సపోర్ట్ తీసుకొని గద్దెనెక్కాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. అయితే జనసేనపార్టీ ముఖ్య నాయకులు చెంప మీద చెల్లుమనిపించేలా మీతో కలిసే ప్రసక్తే లేదని చెప్పున్నా, ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వండి మీ కాళ్ళ దగ్గర పడి ఉంటామని టీడీపీ నాయకులు వేడుకుంటున్నారు. నిజానికి చాలా సభల్లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ టీడీపీపార్టీ కి సపోర్ట్ చేసి మా స్థాయి దిగజార్చుకోలేమని చెప్పారు. పవన్ కళ్యాణ్ మాతో ఉన్నాడని వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని ప్రజలను మభ్యపెట్టేలా మాట్లాడటం వారి అవివేకతనాన్ని గుర్తు చేస్తుంది. ఇది ఇలాగే కొనసాగితే ఉన్న 23 కాస్తా ఊడిపోయేలా ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. చంద్రబాబుకి వయసు అయిపోయింది. లోకేశ్‌కి నాయకత్వ లక్షణాలు ఏమాత్రం లేవని తమ పార్టీ నాయకులే చెప్పుకొని లోలోపల సందిగ్ధపడుతున్నారు. జూ. ఎన్‌టిఆర్ వచ్చే పరిస్థితి లేదు. బాలయ్య పార్టీ పగ్గాలను నడపలేడు. రానున్న రోజుల్లో టీడీపీ కాలగర్భంలో కలసిపోవాల్సిందేనా అన్న సందేహాలు ప్రజలకు కలుగుతున్నాయి. గత రెండు దశాబ్దాల తెలుగునాట రాజకీయాలను పరిశీలిస్తే జనసేన లాంటి ఒక శక్తివంతమైన రాజకీయ పార్టీ అవసరం ఇప్పుడు ఉందని సామాన్యులు గ్రహించారు. దానికి నిదర్శనమే లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో జనసేన పరిగణించ దగ్గ సీట్లు గెల్చుకోవడం. కుటుంబ పాలనకు స్వస్తి చెప్పి, కొత్త తరానికి స్వాగతం పలకటానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు. ఎప్పటిలానే స్థానిక సమస్యల పై పోరాడుతూ ప్రజలకు చేరువయ్యే అవకాశాన్ని జనసేన పూర్తిగా సద్వినియోగం చేసుకుంటుందని ఆశిద్దాం. రాజకీయం అంటే వ్యాపారం కాదని ప్రజాసేవ అని చేతల్లో నిరూపిస్తున్న జనసైనికులు ఎంతైనా అభినందనీయులు.

అచ్చెన్నాయుడు అన్నట్టు "పార్టీ లేదు.. బొక్కా లేదు ఇంక"!

## విశాఖ ఉక్కు కోసం...

# అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం రాబోయే రెండేళ్లు మీకు గడ్డు కాలం తప్పదు. మీ వద్ద 152 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు జనసేన ఎమ్మెల్యేతో కలిపి 22 మంది ఎంపీలు ఉన్నారు. మీ బెస్ట్ ఫ్రెండ్ టీడీపీని కూడా కలుపు కుంటే 25 మంది ఎంపీలు, 175 మంది ఎమ్మెల్యేలు కలసి ఒక కార్యాచరణ ప్రకటించండి. మేము అండగా ఉంటాం. రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా కలసి నడుద్దాం. విశాఖ ఉక్కును కాపాడుకుందాం" అని అన్నారు.

**పోరాటాలు చేయకుండా...**

“దీనిని సీరియస్‌గా తీసుకోని పక్షంలో ఒక కార్యాచరణ ప్రకటిస్తాం. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం పోరాటం చేస్తున్న పెద్దలు ఒక కార్యాచరణ ప్రకటించండి. ప్రతి జిల్లా ప్రజల ముందుకు విశాఖ స్టీల్ ప్లాంట్ మనకు ఎంత ముఖ్యమో తీసుకువెళ్లండి. వైసీపీ ప్రభుత్వం మీద ఎలా ఒత్తిడి తీసుకువద్దాం అనే అంశం మీద చర్చించండి. మన పోరాటాలు మనం చేయకుండా కేంద్రాన్ని నిందించడం ఏం లాభం. నిర్మోహమాటంగా మాట్లాడగలను నాకేం ఇబ్బందులు లేవు. ఎందుకంటే కేంద్రం దగ్గరకు వెళ్లి నేను డబ్బులు అడగను, పదవులు అడగను. కాంట్రాక్టులు అడగను. ఏ రోజు కేంద్రంలోని పెద్దలను కలసినా ప్రజా క్షేమం కోసమే కలుస్తాను. మా వాళ్లకు 25 కేజీల బియ్యం కాదు 25 సంవత్సరాల భవిష్యత్తు ఇవ్వమని అడుగుతాను” అని అన్నారు.

**విశాఖ ఉక్కు సాధన చరిత్ర నేటి తరానికి తెలియాలి**

“ఉక్కు కర్మాగారం దేశ ఆర్థిక అభివృద్ధికీ, మౌలిక వసతుల కల్పనకు అవసరం. ఉక్కు లేకపోతే దేశం ముందుకు వెళ్లదు. ఒకసారి విశాఖ ఉక్కు పరిశ్రమ సాధన కోసం మీరు చూసిన కష్టాలను, అసలు పరిశ్రమ ఎలా ప్రారంభం అయ్యిందన్న విషయాలు ఉద్యమానికి మద్దతుగా ఇక్కడికి వచ్చిన నేటి తరానికి చెప్పాల్సిన అవసరం ఉంది. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదం విపరీతమైన భావోద్వేగాన్ని రేపే నినాదం. కులాల కుంపట్లు, వర్గాల పోరుతో నిండిపోయిన ఆంధ్రప్రదేశ్ రాజకీయాన్ని అన్నింటికీ అతీతంగా ఆ ఒకే ఒక్క నినాదం రాష్ట్రాన్ని కుదిపేసింది. అదే విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు. 1963లో నాటి గనులశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం భారత దేశానికి ఉక్కు కర్మాగారం అవసరం ఉంది. సముద్ర తీరాన్న దాన్ని నిర్మిస్తే బాగుంటుందని చెప్పి వెళ్లిన తర్వాత ఆంధ్రులంతా ఆనందించారు. రాష్ట్రానికి ఉక్కు కర్మాగారం రాబోతుంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ఎదగబోతోందని, మొదట మాటిచ్చి తర్వాత ఇక్కడ కాదు అని కేంద్రం మాట మార్చినప్పుడు నాడు తాడికొండ ఎమ్మెల్యేగా ఉన్న అమృతరావు ఇక్కడ కలెక్టర్ ఆఫీస్‌కి వచ్చి నిరాహార దీక్ష చేపట్టారు. దానికి మద్దతుగా ఆంధ్ర విశ్వ విద్యాలయం విద్యార్థులు అండగా నిలబడ్డారు. ఉద్యమం ఉగ్ర రూపం దాల్చడం, తీవ్ర స్థాయికి వెళ్లడం, రైల్ రోకోలు, పోలీసు కాల్పుల నడుమ 32 మంది యువకులు చనిపోయారు. పీలేరు నుంచి పలాస వరకు, విశాఖ నుంచి వరంగల్ వరకు 32 బలిదానాలయ్యాయి. అప్పటి రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న 67 మంది ఎమ్మెల్యేలు 7 మంది ఎంపీలు రాజీనామాలు చేశారు. అన్ని రకాలుగా ఒత్తిడి తెస్తే ఇక్కడ స్టీల్ ప్లాంట్ వచ్చింది. 1971లో శంకుస్థాపన జరుపుకుంది. 1992లో దాదాపు 3 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం వచ్చాక నాటి ప్రధాని పీవీ నరసింహారావు జాతికి అంకితం చేశారు. రెండు దశాబ్దాల కాలంలో విశాఖ స్టీల్ ప్లాంట్ రూ. 6000 కోట్ల లాభాన్ని చూసింది. రూ. 40 వేల కోట్లు కేంద్ర, రాష్ట్రాలకు టాక్సులు కట్టింది. 16 వేల మందికి శాశ్వత కార్మికులకు, 18 వేల పైచిలుకు కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి ఇచ్చింది. పరిశ్రమపై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా మొత్తం ఆరు లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. స్టీల్ ప్లాంట్ కోసం 22 వేల ఎకరాలు, మనుషులు జీవిస్తున్న 64 గ్రామాలను ఖాళీ చేయించారు. ఈ రోజుకీ స్టీల్ ప్లాంట్ కోసం ఇచ్చిన భూములకు పరిహారం అందలేదు. వారి కుటుంబాల దీనస్థితిని చూస్తే బాధ కలుగుతుంది. ఒక్కోసారి తినడానికి తిండి లేక దేవాలయాలకు వెళ్లి ప్రసాదాలతో కడుపు నింపుకునే కుటుంబాలు ఉన్నాయి. ఇప్పుడేమో ఉక్కు కర్మాగారం నష్టాల్లో ఉంది ప్రైవేటీకరించబోతున్నామని ప్రకటించారు. ఆ వార్త అందరితో పాటు నాకు బాధ కలిగించింది” అని అన్నారు.

**వైసీపీ రాజకీయ పరిశ్రమలే లాభాల్లో ఉన్నాయి**

“నా వరకు మనసావాచా ప్రభుత్వ రంగ సంస్థలు బాగుండాలని కోరుకుంటా. ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఖాయిలా పడకూడదు. అభివృద్ధిలోకి వెళ్లాలని కోరుకుంటా. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అన్న వెంటనే నాదెండ్ల మనోహర్ తో కలసి ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి హోంమంత్రి అమిత్ షాకి వినతిపత్రం ఇచ్చాం. విశాఖ ఉక్కు పరిశ్రమని మిగతా పరిశ్రమల్లా చూడవద్దని, ఇది ఆంధ్రుల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న అంశమనీ పెద్ద మనసుతో ఆలోచించాలని కోరగా సావధానంగా విన్నారు. నష్టాలు ఉన్నాయి. కాదనడం లేదు. అలా అనుకుంటే ఏ పరిశ్రమకు నష్టాలు లేవు. ఏ వ్యాపారంలో నష్టాలు లేవు. నష్టాలు లేని వ్యాపారం ఏదైనా ఉంది అంటే అది ఒక వైసీపీ రాజకీయ పరిశ్రమ మాత్రమే” అని తెలిపారు.

**ప్రజల కష్టాలు వారికి అర్థం కావు**

“దేశ అభివృద్ధి కోసం, ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వ రంగంలో సంస్థలను నిర్మిస్తారు. వీటిని స్థాయిని బట్టి మహారత్న, నవరత్న, మిని రత్న, మినీ రత్న 2 గ్రేడ్ చేస్తారు. 3 నుంచి 5 సంవత్సరాల్లో వీటి నుంచి వచ్చే లాభ నష్టాల ఆధారంగా గ్రేడ్లు నిర్ణయిస్తారు. 2017లో డ్రెడ్జింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ప్రైవేటీకరించబోయారు. చిన్నపాటి నష్టం ఉందని ప్రైవేటీకరించబోతే ఒక యువకుడు ఉద్యోగం పోతే ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ యువకుడి బలిదానం నన్ను ఉద్యమంలోకి తీసుకువచ్చింది. ఆ రోజున అన్ని సంఘాలు నిలబడ్డాయి. ఈ రోజు డ్రెడ్జింగ్ కార్పోరేషన్ షేర్లు స్టాక్ మార్కెట్లో రూ.300 పలుకుతోంది. కంపెనీ నిలబడింది. పోరాటాల వల్లే ఇది సాధ్యపడింది. ఆ రోజున ఒత్తిడి చేయడానికి కేంద్రం వద్దకు వెళ్ల లేదు. ఇక్కడ పోరాడి రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తే... నాటి ముఖ్యమంత్రి ప్రైవేటీకరణ అడ్డుకోవడానికి కృషి చేశారు. కేంద్ర ప్రభుత్వం మీదే బాధ్యత పెడితే కష్టం. మనవాళ్ల కష్టాలు కేంద్రానికి ఏమి తెలుస్తాయి. ఢిల్లీలో కూర్చున్న మనవాళ్లు వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి వివరించాలి” అని అన్నారు.

**కోవిడ్ సమయంలోనూ రక్తం ధారపోశారు**

“విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత గనులు లేవు అని రాష్ట్ర విభజన సమయంలో ఒక్క ఎంపీ కూడా యూపీఏ ప్రభుత్వాన్ని ఎందుకు అడగలేకపోయారు? ఆంధ్రాలో ఉన్న 25 మంది ఎంపీలు విశాఖకు సొంత గనులు ఇవ్వండి అని ఎందుకు గొంతెత్తలేదు? నాయకులకు ప్రజల కష్టాలు అర్థం కావు. వారికి వారి పదవులు, వారి కాంట్రాక్టులు ముఖ్యం. ప్రజల కన్నీళ్లు ముఖ్యం కాదు. అందుకే వారి మనసులోంచి మాటలు రావు. స్టీల్ ప్లాంట్ కి పొలాలు ఇచ్చిన ప్రజలు ఆకలితో గుడిలో ప్రసాదాలు తినే వారి కష్టాలు అర్థం కావు. నామటుకు నేను ప్రజలకు మోసం చేయను. నేను ఓడిపోయినా ఇక్కడే నిలబడి ఉన్నాను.నేను ఓటమిని చూసి పారిపోను. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున ఉక్కు సంకల్పంతో మాట్లాడుతున్నా. విశాఖ స్టీల్ ప్లాంట్‌ని కాపాడుకోవాలి. దాని కోసం అన్ని పార్టీలు కలిసి రావాలి. మీ భవిష్యత్తు కోసం మాత్రం పోరాటం చేయాలని నిర్ణయించుకున్నాను. ఇతర దేశాల్లో ఉన్న పరిస్థితులు కూడా పరిశ్రమల మీద ప్రభావం చూపినప్పుడు ప్రభుత్వ సహకారం అవసరం. ముడి సరుకు, సొంత గనులు ఉన్న పరిశ్రమలకు తిరుగు లేదు. విశాఖ బ్రాండ్ వాల్యూ గురించి మాట్లాడాలి అంటే కరోనా కష్టకాలంలో కూడా ఇక్కడ కార్మికులు రక్తాన్ని ధారపోసి రూ.కోట్ల లాభాలు తెచ్చిపెట్టారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ లేక ప్రజలు చనిపోతుంటే ప్రమాదాలు జరుగుతాయని తెలిసి కూడా రిస్కు తీసుకుని స్టీల్ ప్లాంట్‌ని కాపాడుకుంటూ వచ్చారు” అని అన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వానికే బాధ్యత ఉంది**

“ఇక్కడ కేంద్ర ప్రభుత్వాన్ని సహకారం అడగబోయే ముందు రాష్ట్ర ప్రభుత్వాల్ని కూడా బాధ్యుల్ని చేయాలి. అలా చేయకపోతే కేంద్ర ప్రభుత్వానికి మనం ఎందుకు గొడవ చేస్తున్నామో కూడా అర్థం కాదు. రాష్ట్ర విభజన జరుగుతున్నా మీ ఎంపీలు, మీ నాయకులు ఏమీ మాట్లాడరని ఢిల్లీలో ఉన్న పెద్దలు చెబుతూ ఉంటారు. వారికి కాంట్రాక్టులు, డబ్బులు ఇస్తే సరిపోతుంది. రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడరు. ఏ రోజూ ఎంపీలు ప్రజా సమస్యల గురించి మాట్లాడకుంటే ఎవరు మాత్రం ఏం చేస్తారు. ఇలాంటి ఎంపీలను ఎన్నుకుంటే అన్యాయం జరగక న్యాయం ఎలా జరుగుతుంది. రాష్ట్ర విభజన సమయంలో ఒక్క ఎంపీ అయినా మా స్టీల్ ప్లాంట్ కి సొంత గనులు ఇవ్వండి అని అడిగితే కేటాయించేవారేమో. ఓటుకు నోటు ఇచ్చి ఓట్లు వేయించుకుని గెలిచి వెళ్లిపోతారు. తిరిగి ఎన్నికలు వచ్చే వరకు కనబడరు. సమస్య వచ్చినప్పుడు నిలబడడానికి ఓడి పోయిన మేమే రావాలి. మేము నిలబడతాం.. న్యాయం జరిగే వరకు నిలబడతాం. విశాఖ ఉక్కు ఎవరి దయాదాక్షిణ్యాల మీద వచ్చింది కాదు.. పోరాడి సాధించుకున్నది.. ఎవడో పడేస్తే రాలేదు.. 32 మంది బలిదానాలు.. యువకులు పోలీసు కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు.. పీలేరు పలాస విశాఖ వరంగల్ వరకు ప్రాణాలు కోల్పోయారు. విద్యార్థుల ప్రాణ త్యాగాలు, నాయకులు త్యాగాలతో వచ్చింది.. విశాఖ స్టీల్ ప్లాంటు పోరాడి సాధించుకున్నది. ఆత్మగౌరవంతో బలిదానాలతో సాధించుకున్నది. ఎవరో పడేస్తే వచ్చింది కాదు.. స్టీల్ ప్లాంట్ కాపాడుకోవడం ఆంధ్రుల ఆత్మగౌరవం.. ఆత్మగౌరవం లేని బతుకు చనిపోవడం బెటర్ కదా.. కొంత మంది అమ్మేసుకుంటారు.. మనకి ఆత్మగౌరవం ఉంది..2021 ఫిబ్రవరిలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రస్తావన వచ్చినప్పుడు 20 ట్రేడ్ యూనియన్లు ఐక్యంగా పోరాడాయి. ఫలితంగానే ఇన్ని రోజులు పరిశ్రమ నిలబడింది. పోరాటం చేయకుంటే సర్క్యూట్ హౌస్ మాదిరి అమ్మేసేవారు” అని అన్నారు.

**బిల్లులకు మద్దతిస్తున్నారుగా...**

“మాట్లాడితే నేటి వైసీపీ నాయకులుగానీ, నాటి టీడీపీ నాయకులుగాని కేంద్రం తమ మాట వినదని చెబుతారు. మీకు కాంట్రాక్టులు కావాలి, పదవులు కావాలి, బెయిల్ రావాలంటే కేంద్రం మీ మాట ఎలా వింటుంది? ఒక్క ఎంపీ గాని, ఎమ్మెల్యే గాని లేని నా మాట కేంద్ర హోంశాఖ మంత్రి సావధానంగా విన్నప్పుడు 22 మంది ఎంపీలు ఉన్న మీ మాట ఎందుకు వినరు? మాట్లాడితే మాకేం సంబంధం లేదు. అసెంబ్లీలో తీర్మానం చేసేశాం అని చేతులు దులుపుకుంటే కుదరదు. అలాంటి కాకమ్మ కబుర్లు చెబితే కుదరదు. విభజన సమయంలో ప్రతి ఎంపీ, ఎమ్మెల్యే ఇదే కథలు చెప్పారు మేము విన్నాం. ఇప్పుడు కూడా మా చెవుల్లో క్యాబేజీ పూలు పెట్టకండి. వైసీపీ నాయకులు కేంద్రం మా మాట వినదు. మోదీ మా మాట లెక్క చేయరు. వైసీపీ ఎంపీలు వారికి అవసరం లేదు అని చెబుతున్నారు. మరి వైసీపీ ఎంపీలు అవసరం లేనప్పుడు మీరు సీఏఏకి ఎందుకు మద్దతు ఇచ్చారు. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కేంద్రంతో ఉన్నారుగా? వ్యవసాయ బిల్లుకు ఢిల్లీలో మద్దతు ఇచ్చి రాష్ట్రంలో భారత బంద్ కి మద్దతిస్తారు. విభజన సమయంలో ఉన్న పాడు రాజకీయాలే మీరు చేస్తున్నారు. కశ్మీర్ బిల్లు లాంటి చాలా బిల్లులకు వైసీపీ కేంద్రానికి మద్దతు ఇచ్చింది. అలాంటప్పుడు వైసీపీ స్టీల్ ప్లాంట్ కి గనులు కావాలని ఎందుకు బలంగా అడగదు?” అని ప్రశ్నించారు.

**స్టీల్ ప్లాంట్ గురించి అడిగే దమ్ము వైసీపీకి లేదు**

“ప్రజల కష్టాలు తెలియదు వారికి. రైతులు పోతే పోనీ, నిర్వాసితులు పోతే పోనీ, ఆంధ్రుల ఆత్మ గౌరవం పోతే పోనీ.. మా వైసీపీకి మాత్రం డబ్బులు రానీ రానీ.. కాంట్రాక్టులు రానీ రానీ. మేం నిలబడం జనం పోతే పోనీ. మేము లేఖలు ఇచ్చేశాం అంటారు. ఎన్ని సార్లు ఇచ్చారు లేఖలు. విభజన సమయంలో మీ లేఖల కథలు మేము చూడలేదా? ఏదైనా అంటే భారతీయ జనతా పార్టీకి మా అవసరం లేదు. వారంటే భయం అంటారు. రాజ్యసభ చైర్మన్ మీద అభాండాలు ఎలా వేశారు. సీజేఐ జస్టిస్ బొబ్డేగారికి లేఖ ఎలా రాశారు. ఒక చీఫ్ జస్టిస్ కాబోయే వ్యక్తి మీద ఫిర్యాదు ఎలా చేశారు. అంటే కీలకమైన వ్యవస్థల్లో ఉన్న వ్యక్తులతో గొడవ పెట్టుకునే ధైర్యం వైసీపీ నాయకులకు ఉంది.

కానీ వైసీపీ స్టీల్ ప్లాంట్ అడిగే దమ్ము ధైర్యం మాత్రం లేదు. ఫిబ్రవరి 6 నుంచి సెప్టెంబర్ 12 వరకు స్టీల్ ప్లాంట్ కోసం వారు చేసిన కార్యక్రమాల జాబితా చూస్తే.. స్టీల్ ప్లాంట్ కోసం లేఖలు రాశాం. విశాఖ ఉక్కుకు సొంత గనులు కావాలని లేఖలు రాశాం. ఎంపీల ద్వారా మెమొరాండాలు ఇచ్చాం. అసెంబ్లీలో తీర్మానాలు చేశాం. అశీల్ మెట్ట నుంచి గాజువాక దాకా పాదయాత్రలు చేశాం. ఇంకా కోపం వస్తే మహా పాదయాత్రలు చేస్తామని ప్రకటన ఇచ్చారు. ఉద్యమిస్తాం.. పోరాడుతాం... అవసరం అయితే ఎంపీలంతా రాజీనామా చేస్తామని చెప్పారుగా ఎందుకు చేయలేదు? మీ భీమిలి ఎమ్మెల్యే కేంద్రానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఊగిపోతూ చెప్పారు. ఎందుకు ఉద్యమించడం లేదు? అంటే వైసీపీ మాటలకు అర్థాలు వేరు. వారు సంపూర్ణ మద్యపాన నిషేధం అంటే మద్యం అమ్ముతామని అర్థం. విద్యార్థులకు అండగా నిలబడతామంటే గవర్నమెంట్ ఎయిడెడ్ కాలేజీలు మూసేసి వారి ఆస్తులు స్వాధీనం చేసుకుని రెండు లక్షల మంది విద్యార్థుల్ని రోడ్డున పడేస్తామని అర్థ.. రైతులకు రూ. 12,500 ఇస్తామంటే కేంద్రం ఇచ్చే ఆరు వేలు కలుపుకుని అని అర్థం. అందరికీ ఆరోగ్య శ్రీ అంటే కోవిడ్ వచ్చి చస్తున్నామని చెబితే బ్లీచింగ్ పౌడర్ చల్లుకోండి తగ్గిపోతుందని సలహా ఇస్తారు. మేమే ఫీజులు కడతామంటే కట్టండి అంటే కొడతామని అర్థం. జాబ్ క్యాలెండర్ ఇస్తామంటే జాబులు లేకుండా చేస్తామని అర్థం. మొత్తం లిస్టు తీస్తే తెల్లవారుజాము వరకు అవుతుంది” అని అన్నారు.

**మీ బెస్ట్ ఫ్రెండ్ టీడీపీని పిలవండి**

“ఈ సభా ముఖంగా వైసీపీకి ఒక్కటే చెబుతున్నా.. అఖిలపక్షం వేయండి.. దానికి నిర్వాసితుల సంఘాలను, ట్రేడ్ యూనియన్లను పిలవండి. మేధావులను పిలవండి. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం నాయకుల్ని పిలవండి. మీ బెస్ట్ ఫ్రెండ్ టీడీపీ వాళ్లను పిలవండి. మీకు నేనంటే ఇష్టం లేదని తెలుసు అయినా నన్ను పిలవండి. మా నాయకుల్ని, జనసైనికుల్ని పిలవండి. మేమంతా వస్తాం. ఇంత మంది కలసి వచ్చి పోరాటం చేస్తే కేంద్ర ప్రభుత్వానికి దాని తీవ్రత అర్థం అవుతుంది. పోరాటాలే చేయకుండా కేంద్ర ప్రభుత్వం చేసింది. మీరు తప్పు చేశారు అంటే కుదరదు. చివరిగా ఒక్కటే చెబుతున్నా విశాఖ ఉక్కు కోసం చేసిన 32 మంది బలిదానాలు, అమృతరావు త్యాగాలను వృథా కానివ్వం. ఆంధ్రా వాళ్ళకు దేశ భక్తి ఎక్కువ.. అందుకే నేను జైహింద్..

భారత్ మాతాకి జై అంటూ సభలకు ముగింపు పలుకుతా.. కానీ 1972 జై ఆంధ్ర ఉద్యమానికి, విశాఖ ఉక్కు సాధించడానికి రెండు స్లోగన్స్ సహకరించాయి. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు.. జై ఆంధ్ర.. జైజై ఆంధ్ర.. ఈ నినాదాలు చేస్తే దేశం మీద గౌరవం లేనట్టు కాదు. అన్నం పెట్టిన నేలకు గౌరవం ఇవ్వడం అవసరం. ఓట్లు ఎవరికి వేసినా ప్రజా సమస్యలపై పోరాడే విషయం లో ప్రతి తెలుగు వాడు ఏకం కావాలి” అని అన్నారు.

# వైసీపీ నాయకులు నవరత్నాల ఉంగరంతో కష్టాలు తీరిపోతాయంటున్నారు

- వందలో పాతిక మందికి ఉంగరాలిచ్చి అదే అభివృద్ధి అని మభ్యపెడుతున్నారు
- ప్రభుత్వ విధానాలు.. నేతల తీరు సుప్రీం కోర్టు న్యాయమూర్తి నుంచి పదేళ్ల కుర్రాడి వరకు చికాకు తెప్పించాయి
- సంక్షేమం - అభివృద్ధి పక్క పక్కన ఉంటేనే సుపరిపాలన
- వైసీపీ నాయకులకు సమస్యల గురించి మాట్లాడడం తెలియదు
- మాట్లాడితే అరుపులు, కేకలు, బూతులు
- పాచి మాటలు మాట్లాడేవారికి  పేస్ట్, మౌత్ వాష్ పంపండి
- పోస్కోని కొరియా నుంచి రాష్ట్రానికి పిలిపించింది ఎవరు?
- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు ద్వారాలు తెరిచింది మీరు కాదా?
- మనం సమస్యల గురించి మాట్లాడితే వ్యక్తిగత దాడులు చేస్తారు
- మనం మాత్రం గీత దాటవద్దు.. దాటనివ్వ వద్దు
- విశాఖ రూరల్ నియోజకవర్గ జనసేన కార్యకర్తల సమావేశంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్

**విశాఖపట్నం, (జనస్వరం) :** సుపరిపాలన అంటే అభివృద్ధి – సంక్షేమం పక్క పక్కన ఉండాలనీ, సంక్షేమం మాత్రమే చేస్తాం.. అభివృద్ధిని పక్కన పెట్టేస్తాం అంటే అది సుపరిపాలన అవ్వదనీ సోమవారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రహదారులు, వ్యవసాయం లేని ఊర్లు, కర్మాగారాలు, కార్యాలయాలు లేని పట్టణాలు ఉండి మీ చేతికి ఒక నవతర్న ఉంగరం తొడిగి మీ కష్టాలు తీరిపోతాయంటే సరిపోతుందా? అని ప్రశ్నించారు. వందలో పాతిక మందికి నవరత్న ఉంగరాలు ఇచ్చి వైసీపీ ప్రభుత్వం అదే అభివృద్ధి అంటోందన్నారు. వైసీపీ ప్రభుత్వం తప్పుల మీద తప్పులు చేస్తోంది. సుప్రీం కోర్టు న్యాయమూర్తి నుంచి పదేళ్ల కుర్రాడి వరకు చికాకు తెప్పించే స్థాయికి వైసీపీ ప్రభుత్వ విధానాలు, నేతల తీరు ఉన్నాయన్నారు. సోమవారం సాయంత్రం విశాఖ జిల్లా రూరల్ నియోజకవర్గాల కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "ఒక్క బ్రిడ్జి శంకు స్థాపన చేసి అద్భుతాలు చేశామంటూ పాలాభిషేకాలు చేసుకుంటున్నారు. వైసీపీ నాయకులకు సమస్యల గురించి మాట్లాడడం తెలియదు. వారికి తెలిసింది ఒకటే అరుపులు, కేకలు, బూతులు. సమస్యలు గురించి మాట్లాడితే నానా పాచి మాటలు మాట్లాడుతున్నారు. అలా పాచి మాటలు మాట్లాడే నాయకులకు ఒక్కటే చెప్పండి. మార్కెట్లోకి ఈ మధ్య కొత్తగా డెటాల్ పేస్ట్, ఫినాయిల్ మౌత్ వాష్ వచ్చిందని చెప్పండి. ప్రజా సమస్యల పట్ల బాధ్యత ఉన్నవాడు, ధైర్యం ఉన్న వాడే రాజకీయాల్లో ఉండాలి. స్టీల్ ప్లాంట్ అనేది మన అస్థిత్వ పోరాటం. మనది అనుకున్నాం కాబట్టే వచ్చాం. ఉద్దానం సమస్య మనది అనుకున్నాం కాబట్టే వచ్చాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 32 మంది యువకులు ప్రాణ త్యాగం చేస్తే ఉక్కు పరిశ్రమ వచ్చింది. అలాంటి పరిశ్రమ ప్రైవేటుపరం అయిపోతుందంటే రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత లేదా? పోస్కోని కొరియా నుంచి ఎవరు పిలిపించారు? స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు ద్వారాలు తెరిచింది మీరు



కాదా? అని ప్రశ్నించారు.

**- వైసీపీ నాయకులకు ఎవ్వరూ భయపడవద్దు**

"మనం సమస్యల గురించి మాట్లాడితే వారు వ్యక్తిగత విమర్శలు చేస్తారు. మన దృష్టిని మళ్లించేందుకే వారి ప్రయత్నం అంతా. వారు చేసే పిచ్చి విమర్శలను మనం మంచి భాషను ఉపయోగించి తిప్పికొట్టాలి. ఈ మధ్య మార్కెట్లోకి డెటాల్ పేస్టు, ఫినాయిల్ మౌత్ వాష్ వచ్చింది. పిచ్చు విమర్శలు చేసే వారికి అది పంపితే నోరు కడుక్కుంటారు. వారు వ్యక్తిగతంగా విమర్శలు చేసేది మనకు కోపం తెప్పించడానికే. మనం మాత్రం గీత దాటవద్దు. సహనం కోల్పో వద్దు. వారిని ఆ గీతలోకి తీసుకురండి. అర్జునుడి చందంగా మనం లక్ష్యాన్ని గురిపెట్టాలి. మన లక్ష్యం ఒక్కటే వారి దోపిడిని అరికట్టడం. జనసైనికులు ఎవ్వరూ వైసీపీ నాయకులకు భయపడవద్దు. మన సమూహ బలం ముందు వారి గూండాల బలం పెద్దది ఏం కాదు. మనం ఒక్కసారి తిరిగి చూస్తే వారు కాలిపోతారు" అని అన్నారు.

**- దేగకన్నుతో ప్రజల ఆస్తులు కాపాడాలి**

"ప్రజాస్వామ్యంలో దోపిడిని అరికట్టాలంటే ప్రతి నిమిషం డేగ కన్నుతో పహారా కాయాలి. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ ఉంటుంది కాబట్టి ఆదమరిస్తే ఎక్కువ తినేస్తారు. ప్రజల ఆస్తులు దోచుకోకుండా మనం నిరంతరం డేగ కన్ను వేయాలి. ఒక్క పిలుపుతో స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం లక్షన్నర మంది వచ్చారు. మీలో వార్డు నుంచి దేశాన్ని శాసించే నాయకులు ఉన్నారు. స్టీల్ ప్లాంట్ ను ఎవరు వచ్చి తీసుకువెళ్లగలరు? వైసీపీకి 22 మంది ఎంపీలు ఉంటే రఘురామ కృష్ణం రాజు తప్ప మిగిలిన వారు బయటకు వచ్చి మాట్లాడరు. వారంతా తెరవెనుక మాట్లాడుతారు. అయినా ఎవర్నీ మనం వ్యక్తిగతంగా విమర్శించ వద్దు" అని అన్నారు.

**- మన బలం వారికి తెలుసు**

"మనకున్న ఒక్క ఎమ్మెల్యే కూడా వైసీపీ 152 ఎమ్మెల్యేగా మారిపోయినప్పుడు కేంద్రం హోంశాఖ మంత్రి నాకు ఎందుకు అపాయింట్ మెంట్ ఇస్తారు? మీ బలం చూసి ఇస్తారు. వారంతా క్షేత్ర స్థాయిలో పోరాటాలు చేసి వచ్చారు. వారికి మన బలం అర్ధం అవుతుంది. మనం అదే స్పూర్తితో బలమైన ప్రభుత్వం స్థాపించాలంటే క్రమశిక్షణ అవసరం. గీత దాటని రాజకీయాలు చేయడం అవసరం. పోరాటం ప్రత్యర్ధిని బట్టి చేయాలి. ఆంధ్రప్రదేశ్ అంటే 25 మంది ఎంపీలు, 175 మంది ఎమ్మెల్యేలు కాదు. ఐదున్నర కోట్ల మంది ప్రజలు. మనమనంతా టాక్సులు కడితే దాని మీద పాలకులు బతుకుతున్నారు. మన టాక్సుల మీద బతుకుతూ మన జీవితాలను నలిపేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా? రాజ్యాంగం మీద గౌరవం అంటే అంబేద్కర్ కి దండలు వేస్తే సరిపోదు ఆయన ఆశయాల్ని నిలబెట్టాలి. ఉత్తరాంధ్రలో కమిటీలు మీ అందరి ఆమోదంతోనే కమిటీలు వేస్తాం. పార్టీ తరపున ఓ త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి ప్రతి నియోజకవర్గంలో కార్యకర్తలతో మాట్లాడిస్తాం. పని చేసే వారిని గుర్తిస్తాం. విశాఖ రూరల్ నుంచి శ్రీకాకుళం వరకు అన్ని జిల్లాల్లో 70 శాతం మంది ఆమోదంతోనే కమిటీల జాబితా విడుదల చేస్తాం. ఒక్క పిలుపుతో లక్షన్నర మంది జనం వచ్చినప్పుడు వైసీపీని ఓడించాలంటే మనలో నుంచి బలమైన నాయకులు బయటకు రావాలి" అని అన్నారు.

**- మనల్ని అడ్డుకునేందుకు ఒక్కటైపోతారు**

"కొత్త పార్టీ వస్తుంటే అప్పటికే ఉన్న వారు ఎందుకు రానిస్తారు. అవసరం అయితే మనల్ని దెబ్బ కొట్టడానికి ఇద్దరూ కలసి పోతారు. జనసేన పార్టీకి ఉన్నది చెట్లకు బుల్లెట్లు ఎందుకు పూయవు అని ఆలోచించే నవతరం. పార్టీ తరపున మేము మీకు అండగా ఉంటాం. సమస్యల నుంచి పారిపోవద్దు. అంచెలంచెలుగా పార్టీ నిర్మాణం చేపడదాం. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే కొంత మంది మన దగ్గరకు వచ్చారు. ముందు ముందు ఇంకొంత మంది మన దగ్గరకు వస్తారు. బేధాభిప్రాయాలు వీడి కలసికట్టుగా ముందుకు వెళ్లాలి. ప్రాంతీయతను విస్మరించని జాతీయ వాదం అనే జనసేన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువెళ్లాలి. ప్రతి ఒక్కరికీ మన ఆంధ్రులు అనే భావన అవసరం. ఏ సభ నడిపినా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు.. జై ఆంధ్ర నినాదాలు మరువొద్దు" అని అన్నారు.

**- కష్టకాలంలో నిలబడిన వారికే భవిషత్తు : నాదెండ్ల మనోహర్**

"వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎంత అంధకారంలోకి తీసుకువెళ్తుంది అన్న విషయం జనసేన పార్టీ డిజిటల్ క్యాంపెయినింగ్ ద్వారా ప్రజలందరికీ అర్ధం అయింది. పవన్ కళ్యాణ్ శ్రమదాన కార్యక్రమంతో రాష్ట్రంలో పరిస్థితులు దేశం మొత్తం అందరికీ తెలిశాయి. రాష్ట్రంలో పరిస్థితులు చూస్తే.. ఎక్కడ చూసినా మహిళలపై దాడులు, 6 లక్షల కోట్ల అప్పులు తప్ప ఏమీ కనబడడం లేదు. ప్రభుత్వ కార్యాలయాలను సైతం బ్యాంకులకు తాకట్టు పెట్టేస్తున్న పరిస్థితి. రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయంగా మనం ఎదగాలంటే క్లిష్ట పరిస్థితుల్లో మనం బయటకు వచ్చి నిలబడాలి. ముఖ్యంగా గ్రామ స్థాయి నుంచి బలంగా నిలబడాలి. కష్టకాలంలో నిలబడిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది. చిత్తశుద్ధితో, నిజాయితీగా రాజకీయాలు చేసిన ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్తు ఉంటుంది. స్టీల్ ప్లాంట్ ఆవరణలో ఒక మంచి లక్ష్యంతో చేపట్టిన సభ ద్వారా పవన్ కళ్యాణ్ పరిశ్రమను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను చాటారు. మీ మీ ప్రాంతాల్లో కూడా చిన్న చిన్న సభలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో సమస్యలపై పోరాటం చేయండి" అన్నారు.

**- ప్రమాదంలో మృతి చెందిన క్రియాశీలక కార్యకర్త కుటుంబానికి పరిహారం**



అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములుకి పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ క్రియాశీలక కార్యకర్త పిల్లా శ్రీను ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆయన భార్య పిల్లా సూర్యకుమారికి క్రియాశీలక సభ్యులకు అందచేసే బీమా పథకం కింద రూ. 5 లక్షల చెక్కును పవన్ కళ్యాణ్  అందజేశారు. ప్రమాదంలో గాయపడిన చోడవరం నియోజకవర్గానికి చెందిన జనసైనికులు పడాల సత్తిబాబు, వీసం రవిలకు మెడిక్లయిమ్ చెక్కులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అర్హాం ఖాన్, ప్రధాన కార్యదర్శులు తమ్మిరెడ్డి శివశంకర్, బొలిశెట్టి సత్యనారాయణ, పాలవలస యశస్విని, పీఏసీ సభ్యులు కోన తాతారావు, రాష్ట్ర అధికార ప్రతినిధులు సుందరపు విజయ్ కుమార్, పరుచూరి భాస్కరరావు, రాష్ట్ర కార్యదర్శులు గడసాల అప్పారావు, బోడపాటి శివదత్, దుర్గా ప్రశాంతి, పార్టీ నాయకులు సందీప్ పంచకర్ల, వంపూరి గంగులయ్య, పీవీఎస్ఎన్ రాజు, రాజాన సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కుపై సీఎం స్పందించరేం : నాదెండ్ల మనోహర్

**విశాఖ, (జనస్వరం) :** 32 మంది బలిదానంతో, 64 గ్రామాల రైతుల 22వేల ఎకరాల విత రణతో ఆంధ్ర రాష్ట్ర భావితరాల కోసం ఆవిర్భవించిన విశాఖ ఉక్కును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇది రాజకీయాలకు అతీతంగా జరగాల్సిన పోరాటం అని అన్నారు. ప్రజల కోసం నిలబడాల్సిన సం దర్భం. ఉద్యోగులు, కార్మికులు విశేష కృషి చేసి విశాఖ స్టీల్ ప్లాంటు ఉత్పత్తిని పెంచారు, లాభా ల్లోకి మళ్లించారని తెలిపారు. ఈ తరుణంలో కేంద్ర ప్రభు త్వం ఎం దుకు ఇలాంటి నిర్ణయం తీసుకుంటోందో బాధ కలిగిస్తోందన్నారు. మనం ఢిల్లీ పెద్దలకు పరిస్థితిని వివరించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చేయాలన్నారు. ఇందుకు అందరూ సహకరించాలని తెలిపారు. విశాఖ ఉక్కు ప్రైవేటుపరానికి కేంద్రం నిర్ణయం తీసుకున్న వారం రోజుల్లోనే పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లి అమిత్ షాతో పాటు పలు వురు కేంద్ర మంత్రులను కలిశారని తెలియజేశారు. ఆత్మత్యాగాల పునాదిపై నిర్మితమైన విశాఖ ఉక్కు విషయంలో తొందరపడి నిర్ణ యాలు తీసుకోవద్దని, దీనిని కేవలం స్టీల్ ప్లాంటుగానే చూడవద్దని, తెలుగువారికి దీనితో విడదీయరాని బంధం ఉందని వివరించారు. సానుకూలంగా స్పందించిన ఢిల్లీ పెద్దలు అన్ని విషయాలు ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పుడు కూడా మీలో ధైర్యం నింపడానికే పవన్ కళ్యాణ్ ఇక్కడకు వచ్చారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, ఆ పార్టీ పార్లమెంటు సభ్యులు ఎందుకు పోరాటానికి అండగా నిలబడటం లేదని నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. ఢిల్లీ వేదికగా జరిగిన మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ కోరినట్లు అఖిలపక్షాన్ని ఎందుకు ఢిల్లీ తీసుకెళ్లడం లేదని ప్రశ్నించారు. ప్రధాన మంత్రిని ఎందుకు కలవడం లేదు. ఆదుకోమని ఎందుకు కోరడం లేదు. గంగవరం పోర్టులో పది శాతాన్ని అమ్మినట్లు విశాఖ ఉక్కును కూడా తెగనమ్ముతారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్పందించి, అంద రినీ కలుపుకొని వెళ్లి ప్రధానితో మాట్లాడాలని అన్నారు. ఇక్కడి వారికి భరోసా కల్పించాలని కోరారు. జనసేన పార్టీ మీ వెంటే ఉంటుందని. మీకు అండగా ఉంటుందని ఉద్యోగు లకు, కార్మికులకు, నిర్వాసితుల కు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతా రావు, ముత్తా శశిధర్, పంతం నానాజీ, పితాని బాలకృష్ణ, పార్టీ ప్రధాన కార్యదర్శులు టి.శివశం కర్, సత్య బొలిశెట్టి, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, పాలవలస యశస్వి, చిలకం మధుసూదన్ రెడ్డి, పెదపూడి విజయ్ కుమార్, పార్టీ నేతలు సుందరపు విజయ్ కుమార్, పరుచూరి భాస్కర రావు, పీవీఎస్ఎన్ రాజు, పంచకర్ల సందీప్, పి.ఉషాకిరణ్, బి.నాయకర్, ఈవన సాంబశివ ప్రతాప్, డా.బొడ్డేపల్లి రఘు,కళ్యాణం శివశ్రీనివాస్, కందుల దుర్గేష్, టీసీ వరుణ్, డా.హరి ప్రసాద్, పోతిన మహేశ్, బండ్రెడ్డి రామకృష్ణ, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా మద్దతును చూసి ఓర్వలేకపోతున్నారు

- వైసీపీ నాయకులకు మైండ్ బ్లాక్ అయి వెన్నులో వణుకు పుట్టి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు.
- విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయొద్దని అఖిలపక్షం ఏర్పాటు చేయకపోతే సీఎం జగన్ ప్రైవేటీకరణకు మద్దతు ఇచ్చినట్లే
- మంత్రి కొడాలి నాని గతంలో ఉత్తరకుమారుడి లాగా ప్రగల్భాలు పలికారు విశాఖ ఉక్కు ఉద్యమాన్ని ముందుండి నడిపిస్తామన్నారు.. నేడు మాట తప్పారు.
- వైసీపీకి ప్రజల్లో ఆదరణ తగ్గి వెంటిలేటర్ పై కొట్టిమిట్టాడుతోంది.
- రాబోయే ఎన్నికల్లో ఘోర పరాభవం తథ్యం.
- పిచ్చెక్కి మాట్లాడుతున్న మంత్రులును ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేర్పించాలి




విజయవాడ, (జనస్వరం) : జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ మంగళవారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటు పరం చేయొద్దని విశాఖపట్నంలో నిర్వహించిన సభకు లక్షలాది మంది హాజరై పవన్ కళ్యాణ్ కి మద్దతు పలకడాన్ని చూసి వైసీపీ నాయకులకు మైండ్ బ్లాక్ అయి, వెన్నులో వణుకు పుట్టి ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నారు. పవన్ కళ్యాణ్ కి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ మంత్రులు పనికి మాలిన మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే పవన్ కళ్యాణ్ డిమాండ్ చేసిన విధంగా వారం రోజుల్లో అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకు వెళ్లాలని, లేనిపక్షంలో సీఎం జగన్ విశాఖ ఉక్కు ప్రైవేటు పరం చేసేందుకు అంగీకరించినట్లేనని అన్నారు. పవన్ కళ్యాణ్ పై అవాకులు చవాకులు మాట్లాడుతున్న మంత్రులు విశాఖ ఉక్కు ప్రైవేటుపరం కానీయకుండా ఉండేందుకు వైసీపీ ఎంపీలు ప్రజాప్రతినిధులు ఎందుకు పోరాటం చేయడం లేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు అమ్మేసేందుకు పోస్కో కంపెనీని ఆహ్వానించడం వాస్తవం అవునో కాదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నష్టాలను భర్తీ చేసేందుకు కేంద్ర సాయం కోరకుండా విశాఖ స్టీల్ ప్లాంట్ కు సంబంధించిన ఏడు వేల ఎకరాలను అమ్మివేయాలని ప్రతిపాదన సీఎం జగన్ లేఖ రూపంలో కేంద్రానికి తెలియ చేసిన మాట వాస్తవం అవునో కాదో ముందు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర చేసిన విజయసాయి రెడ్డి నేడు విశాఖ ఉక్కుపై స్పందించకుండా మౌనంగా ఎందుకు ఉంటున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు హాజరై రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించిన నిజమైన నాయకుడు అని, కానీ సీఎం జగన్ ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా స్వార్థ ప్రయోజనాలు పొందేందుకు చూస్తున్నారన్నారు. గతంలో మంత్రి కొడాలి నాని విశాఖ ఉక్కు ఉద్యమం ముందుండి నడిపిస్తానని ఉత్తర కుమారుడిలాగా ప్రగల్భాలు పలికారని కానీ నేడు ఉద్యమించలేక చేతులెత్తేసి జనసేన పార్టీపై అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆయన అవినీతి ఉద్యమం వినూత్నంగా చేస్తున్నారని పేకాట స్థావరాలను వినూత్నంగా చెరువుల వద్ద నిర్వహించడం, బియ్యం పక్కదారి పట్టించడం, ఆలయాల భూములు కాజేసేందుకు వారే స్వయంగా దేవాదాయ శాఖ కార్యాలయంలో మీటింగులు నిర్వహించడం, భూములు కబ్జా చేసి అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం వంటివి చేయడం మీద ఉన్న శ్రద్ధ విశాఖ ఉక్కు పై లేదని అందుకే నాలుక మడత పడి మదం తిప్పి విశాఖ ఉక్కుపై మాట్లాడకుండా జనసేన పార్టీపై అనవసరపు విమర్శలు చేస్తున్నారన్నారు. మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసిన సందర్భంగా విజయవాడ నగర వాసులు వారి దగ్గర్నుంచి ప్రకాశం బ్యారేజీ వద్ద గతంలో తొలగించిన పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని తిరిగి పున ప్రతిష్ట చేస్తామనే అంశం మీద ప్రకటన వస్తుందని అందరూ ఆశగా ఎదురు చూశారు కానీ ఉద్యమం పోరాటం అనే మాటలకు కనీస అర్థం తెలియని మంత్రి శ్రీను విశాఖ ఉద్యమంపై పోరాడుతున్న పవన్ కళ్యాణ్‌పై పనికిమాలిన మాటలు మాట్లాడడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. పశ్చిమ నియోజకవర్గ సందుల్లో కూడా సమస్యలు పరిష్కరించలేని మంత్రి శ్రీనివాస్ లాబీయింగ్ చేయడంలో నిష్ణాతుడైన వ్యక్తి అని, వెల్లంపల్లి ఫౌండేషన్ పేరిట ప్రభుత్వ భూములు కబ్జా చేయడం వాస్తవం కాదా? అందులో భాగంగానే ఇరిగేషన్ స్థలం, పురావస్తు శాఖకు సంబంధించిన స్థలం మున్సిపల్ కార్పొరేషన్‌కి సంబంధించిన విలువైన స్థలాలను కబ్జా చేసుకునే పని మీద ఉన్న మంత్రి వెల్లంపల్లి పవన్ కళ్యాణ్ పై మాట్లాడడం ఆకాశం మీద ఉమేసినట్లేనన్నారు. ముందుగా మంత్రి మండలి సమావేశంలో జగనన్న రెండున్నర సంవత్సరాలుగా తాడేపల్లి ప్యాలెస్లో క్వారంటైన్ ఉంటున్నారు. ఇక నుంచైనా బయటకు రావాలని% 151 మంది ఎమ్మెల్యేలు 22 మంది ఎంపీలతో ఉద్యమించి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి విశాఖ ప్రైవేటుపరం కానీయకుండా పోరాడాలని తెలియజేస్తే బాగుంటుంది కానీ పోరాడే పవన్ కళ్యాణ్ పై మాట్లాడితే ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారని, పిచ్చెక్కి మాట్లాడుతున్న వైసీపీ మంత్రులను ఎర్రగడ్డ పిచ్చి హాస్పిటల్ లో చేర్పించి వైద్యం చేయించాలన్నారు.

# శ్రీమంత్ రాజా హై స్కూల్ మూసి వెయ్యవద్దు

## జనసేన నాయకులు



అవనిగడ్డ (జనస్వరం) : చల్లపల్లి మండలంలో ఎంతో చరిత్ర కలిగిన చల్లపల్లి శ్రీమంత్ రాజా హై స్కూల్ మూసివేస్తున్నట్లు తెలియడంతో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. హైస్కూల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా పేద విద్యార్థులకు విద్యా బోధన అందిస్తున్నారు. దీంతో ఘంటసాల మోపిదేవి చల్లపల్లి మండలాల్లోని పేద విద్యార్థులు ఇక్కడే చదువుకొని ప్రస్తుతం దేశవిదేశాల్లో వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నవారు ఉన్నారు. చరిత్ర కలిగిన హై స్కూల్ నూతన జీవో ప్రకారం మూసివేస్తున్నట్లు తెలియడంతో పేద విద్యార్థులను ఎక్కడ చేర్పించాలనే సందిగ్ధంలో విద్యార్థుల తల్లిదండ్రులు పద్దారు విద్యా సంవత్సరం చివరలో పాఠశాల మూసివేస్తే విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి అంటూ ప్రశ్నిస్తున్నారు తల్లి తండ్రులు. సదరు విషయం తెలుసుకొని ఈరోజు జనసేన పార్టీ తరపున హై స్కూల్ లో పర్యటించి వాస్తవ పరిస్థితి హెడ్ మాస్టర్‌ని, ప్రిన్సిపాల్‌ని అడిగి తెలుసుకున్న జనసేన నాయకులు.. రెండు రోజులు క్రితం కూడా విద్యార్థులు రోడ్డు మీద నిరసన కూడా చేశారు.. అలాగే నిన్న స్కూల్ యాజమాన్యం విద్యార్థులు తల్లి తండ్రులు నుండి బలవతంగా సంతకాలు పెట్టించుకుంటున్నారు అనీ సోషల్ మీడియా లో వార్తలు, వార్త పత్రికలలో కూడా వచ్చాయి..ఈ స్కూల్ మూసివేయ్యటం అనేది చాలా బాధకరం ప్రభుత్వ చర్యను, ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులకు వ్యతిరేకంగా స్కూల్ మూసివేస్తే ప్రజలు సహకారంతో ఉద్యమం చేస్తామని జనసేన పార్టీ అధికారుల హెచ్చరిస్తున్నామని తెలిపారు. విద్యాధికారులు స్పందించి నిరుపేదలు చదువుకొనే స్కూల్ మూసివేచే కార్యక్రమం విరామించుకోవాలని చల్లపల్లి శ్రీమంత్ హై స్కూల్ ముందు నిరసన తెలిపి అనంతరం ఎంఈఓ ఆఫీస్ నందు వినతి పత్రం అందజేశారు. ఆలాగే నియోజకవర్గం లో ఉన్న ఎయిడెడ్ స్కూల్స్ విషయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కూడా స్పందించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాయపూడి వేణుగోపాల్ రావు, జిల్లా ఉపకార్యదర్శి షరీఫ్, పసుపులేటి రవి కుమార్, బొందాలపాటి ప్రసాద్, జితేంద్ర, చందు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం వేడుకలు




విజయవాడ, (జనస్వరం) : ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, పార్టీ నాయకులు పొట్టి శ్రీ రాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు నాడు ప్రత్యేక ఆంధ్ర కోసం నిరాహార దీక్షను పూని ప్రత్యేక ఆంధ్ర సాధించడంలో తన ప్రాణాన్ని త్యాగం చేశారని, తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడినది ఆంధ్రప్రదేశ్ అని, ఎందరో మహానుభావులు ఆంధ్ర రాష్ట్రం కోసం తమ జీవితాలను త్యాగం చేశారని, ఇలాంటి సమరయోధులు స్ఫూర్తిని మనలో నింపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు లింగం శివ ప్రసాద్, సయ్యద్ మోబిన, కార్యదర్శులు కొర్ర గంజి వెంకట రమణ, వేవిన నాగరాజు, ఆకారపు విజయ కుమారి, సంయుక్త కార్యదర్శులు సాబింకర్ నరేష్, బావి శెట్టి శ్రీను, రాజా నాయుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

## జనసేన నాయకులు ధర్నా

చిత్తూరు (జనస్వరం) : కార్వేటినగరం మండలంలో ప్రభుత్వ భూములు రోజురోజుకీ అన్యాక్రాంతం అవుతున్నాయని జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కలికిరి ఇండ్లు సమీపాన ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరకేవీబీ పేట గ్రామ పంచాయతీలో దుష్యంత్ రెడ్డి అనే వైసీపీ నేత స్మశానం భూమిలో బోరు వేసుకుని అనుభవిస్తున్నారు, ఆయన స్థానిక సర్పంచ్ భర్త, సొసైటీలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి. వీరికి కూడా రేషన్ కార్డు స్థానిక తహసీల్దార్ అమరేంద్ర బాబు 15/02/2020వ తేది మంజూరు చేశారు. వీరికి ఓసీకి బదులు బీసీ సర్టిఫికెట్ మంజూరు చేశారు. కుల మార్పిడి సర్టిఫికెట్ ఇవ్వడానికి వారి వద్ద ఎంత తీసుకుంటున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్మశాన భూమిని ఆక్రమించి అనుభవిస్తున్న మరొక నేత, రమేష్ రాజు అనే వైసీపీ నేత ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అనుభవిస్తున్నాడు ఎన్నిమార్లు ఎన్ని మార్లు అర్జీలు ఇచ్చిన నోరు మెదపకుండా సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ వస్తున్న అమరేంద్ర బాబును సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ వారిని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. అనుభవజ్ఞుడైన అధికారి అంధకారంలో ఉండటం ఈ మండలానికి సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధ్య క్షులు శోభన్ బాబు మాట్లాడుతూ నా సొంత గ్రామం పాదిరి కుప్పం అని చెప్పుకునే ఉప ముఖ్యమంత్రి గ్రామంలోని 20 మంది రైతులకు రైతు భరోసా రాలేదని, జగన్మోహన్ రెడ్డికి తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టే ఇస్తామని ఉత్తర ప్రగల్భాలు పలికిన మంత్రి, 12 సంవత్సరాలు అహర్నిశలు నీకోసం సర్వస్వం ధారబోసిన కార్యకర్తల చర్మం ఒలిచి నీ కాళ్ళ కింద తొక్కి ఎదిగిన మీరు కార్యకర్తలకు ఉపయోగ పడలేదు ప్రజలకి ఏమి ఉపయోగపడతారని, కుటుంబానికి మాత్రమే ఉపయోగ పడ్డారని ఎద్దేవా చేశారు. రెవెన్యూ పాలన గాడి తప్పిందని తెలియజేశారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమిత స్థలాలకు కంచె వెయ్యకపోతే తొందరలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు భాను చంద్ర రెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త రాఘవేంద్ర, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, మండల కార్యదర్శి రాజేష్, అధికార ప్రతినిధి వెంకటేష్, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, మండల నాయకులు సతీష్,రాకేష్, హేమాద్రి రెడ్డి, వెంకటేష్, గోవిందు, గిరి, యువరాజ్ హరీష్, అన్నామలై, రాకేష్, జనసైనికులు పాల్గొన్నారు.

# గంజాయి సాగుపై ఉన్న శ్రద్ధ... రాష్ట్ర అభివృద్ధిపై లేదు

**- జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్**




**విశాఖపట్నం, (జనస్వరం) :** ప్రతి రాష్ట్రంలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతుంటే.. వైసీపీ పాలనలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం గంజాయి సాగు అభివృద్ధి చెందుతుందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అది ఎన్ని రెట్లు వృద్ధి చెందింది అనేది పోలీసులే చెప్పాలన్నారు. ముంబై క్రూజ్ షిప్ లో 15 గ్రాముల గంజాయి పక్కన ఉన్న వ్యక్తి దగ్గర దొరికిందని షారూక్ ఖాన్ అబ్బాయిని 23 రోజులు జైల్లో పెట్టారు. అలాంటిది ఒక్కో సీజన్ కు 4 వేల టన్నుల గంజాయి సాగు చేస్తుంటే ఎంత మందిని జైల్లో పెట్టాలని ప్రశ్నించారు. విశాఖపట్నం లో మంగళవారం విజయనగరం జిల్లా నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రస్తుతం ఏటీబీలో గంజాయి భారీగా సాగవుతోంది. దశాబ్దాల నుంచే గంజాయి సాగు ఉంది. ఇప్పుడు అది కొన్ని రెట్లు పెరిగి పోయింది. వైసీపీ నాయకులు మాట్లాడితే మేమే చేశామా.. తెలుగుదేశం హయాంలో కూడా సాగయ్యిందని చెబుతున్నారు. నేను గంజాయి సాగు గురించి మొదట మాట్లాడింది అప్పుడే. నిష్పక్షపాతంగా సమస్యను చూపడానికి ప్రయత్నం చేస్తాను. ప్రతి దానికీ మీరే కారణం అని మాత్రం అనను. నవ తర్నాలు హామీ ఇచ్చి వందలో 15 మందికిచ్చి అదే అభివృద్ధి అని చెబితే దానికి కచ్చితంగా వైసీపీనే తప్పుబడతాను" అని అన్నారు.

**చెన్నై వైన్ షాపు స్ఫూర్తితో...**

"తమ ప్రభుత్వం తీసుకువస్తున్న విధానాలకు మాత్రం వైసీపీయే బాధ్యత తీసుకోవాలి.చెన్నైలో ఒకప్పుడు మమ్మీ డాడీ అనే వైన్ షాపు ఉండేది. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వైసీపీ ప్రభుత్వం మమ్మీ డాడీ వైన్స్ ప్రోగ్రాం పెట్టింది. సంపూర్ణ మద్యనిషేధం అంటే మద్యాన్ని పూర్తిగా నిషేధించడం అని అర్థం. వైసీపీ నాయకుల మాటలకు అర్థాలే వేరు. వైసీపీ నాయకుల పరిభాషలో సంపూర్ణ మద్య నిషేధం అంటే మద్యం మేమే అమ్ముతాము అని చెప్పడం అన్నమాట. ఈ పాలకులు జనాన్ని కూర్చోబెట్టి... తల్లిదండ్రుల మాదిరి ఏం తాగుతారని అడిగి మరీ ప్రోత్సహిస్తున్నారు. మద్యం అమ్మకాల మీద రూ. 23,400 కోట్ల ఆదాయం వస్తుంది. రోజుకి రూ.70 కోట్లు. ఖర్చులు పోగా 85 శాతం వారి జేబుల్లోకి చేరుతోంది" అని అన్నారు.

**కొండలు.. స్మశానాలే ఇళ్ల స్థలాలా?**

"విద్యా విధానం విషయానికి వస్తే ప్రతి విద్యార్థికీ ముఖ్యమంత్రి మేనమామగా ఉంటానన్నారు. తీరా చూస్తే ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీలు మూసేసి అమ్మేయడానికి సిద్ధమయ్యారు. నెల్లూరు వీఆర్ కాలేజీ అమ్మేయడానికి సిద్ధమయ్యారు. ఇప్పుడు మేనమామ పాత్ర పోషిస్తానన్న ముఖ్యమంత్రి ఎయిడెడ్ కాలేజీలు తీసేసుకుంటున్నాడు. మళ్లీ అధికారంలోకి వస్తే మీ ఇల్లు కూడా తీసేసుకుంటారు. ఆ విషయాన్ని ప్రజలకు చెప్పండి. జగనన్న ఇళ్ల పథకం అన్నారు. కొండలు చూపించారు. స్మశానాలు చూపించారు. బురద గుంటలు, మడ అడవులు చూపించారు. ఇచ్చేది రెండు లక్షలు. పరిస్థితులు ఎంత అస్థవ్యస్థంగా ఉన్నాయో మీ నియోజకవర్గాల్లో మీరు ప్రజల్ని చైతన్యపర్చండి" అని అన్నారు.

**ఏ సమస్య వచ్చినా సజ్జల మాత్రమే మాట్లాడతారు**

"విజయనగరం జిల్లా గురించి మాట్లాడుకుంటే ముందు అక్కడ ఉన్న పెద్ద మనిషి బొత్స సత్యనారాయణ గురించి మాట్లాడుకోవాలి. మద్యపాన నిషేధానికి ఆయన తనవంతు కృషి తాను ముందుకు తీసుకువెళ్తున్నారు. గతంలోలా బెల్టు షాపులు కాకుండా ప్రభుత్వం ద్వారానే దాన్ని అమలు చేస్తున్నారు. ఒక బలమైన సామాజిక వర్గం నుంచి వచ్చిన వ్యక్తి, పీసీసీ ప్రెసిడెంట్ గా చేసిన వ్యక్తి ఇప్పుడు వైసీపీలో ఆయన పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఆయన్ని చూస్తే చాలా బాధగా ఉంది.. పురపాలక శాఖ సహాయ మంత్రి. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం చేజారిపోయింది, ఇప్పుడు హోం మంత్రో, పరిశ్రమల శాఖ మంత్రో, ఆర్థికశాఖ మంత్రో అవుతారనుకున్నాను. పురపాలక శాఖ పేరు చెప్పి సహాయ మంత్రిని చేశారు. వైసీపీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల పేర్లు గుర్తుండవు. ఒక్క రఘురామకృష్ణం రాజు మాత్రమే గుర్తుంటారు. ఎందుకంటే ఏ సమస్య వచ్చినా సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రమే మీడియా ముందుకు వస్తారు. రెవెన్యూ లోటు ఉందన్నా, ఎయిడెడ్ స్కూళ్ల గురించి మాట్లాడాలన్నా, రోడ్ల మీద గుంతలు ఉన్నాయన్నా ప్రతి శాఖకు ఆయనే మాట్లాడుతారు. ప్రతి దానికీ ఆయన ముందుకు వస్తుంటే ప్రజలకు మంత్రుల పేర్లు ఎందుకు గుర్తుకు వస్తాయి. వైసీపీ పాలన ఎంత అస్తవ్యస్తంగా ఉందో చెప్పడానికి ఇది చాలు. ఇలాంటి పరిస్థితి మారాలని నేను కోరుకుంటున్నా. వైసీపీలో బొత్స ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. విజయనగరం జిల్లాలో పార్టీకి బలమైన క్యాడర్ ఉంది. పోరాట యాత్రలో జోరు వానలో మీరు చూపిన తెగువ మార్పుని సూచిస్తోంది. జిల్లాలో బలమైన మార్పును కోరుకునే ప్రజలు ఉన్నారు. దాన్ని ముందుకు తీసుకువెళ్లే నాయకులే లేరు. అలా అని విజయనగరం జిల్లాకు తెగింపు లేదా అంటే ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగితే ఓ బలమైన నాయకున్ని జిల్లాలో అడుగుపెట్టనివ్వలేదు. అలాంటి పరిస్థితులు కావాలి. నిలబడే నాయకులు కావాలి. షుగర్ ఫ్యాక్టరీ, నెల్లిమర్ల జూట్ ఫ్యాక్టరీల గురించి బలంగా మాట్లాడే వారు మనకు కావాలి. నేను అద్భుతాలు చేస్తానని చెప్పను. నిలబడతానని మాత్రమే చెబుతా. హెలికాప్టర్లో విజయనగరం పోలీస్ గ్రౌండ్లో దిగినప్పుడు పోలీస్ సమస్యలు గుర్తుకు వస్తాయి. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి రోడ్ల మీద వచ్చినప్పుడు ఎన్నో హామీలు ఇచ్చారు. ఏటా 6500 పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ప్రతి లక్షకు అత్యంత తక్కువ పోలీసులు ఉన్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో 25 వేల పోలీస్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. ఏటా 6500 పోస్టులు ఇస్తామని చెప్పి, సెప్టెంబర్ జాబ్ క్యాలెండర్ లో 450 పోస్టులు విడుదల చేశారు. వాటికీ ఈ రోజుకీ దిక్కులేదు. వయసు దాటిపోతే ఏం చేస్తాం. ఉద్యోగాలు ఇవ్వడం అనేది ఒక నిరంతర ప్రక్రియలా చేపట్టాల్సిన అంశం" అని అన్నారు.

**సంపద సృష్టి లేకుండా సంక్షేమం సాధ్యమా?**

"అభివృద్ధి, సంక్షేమం పక్కపక్కన ఉండాలి. వైసీపీ మాత్రం సంక్షేమం ఇస్తే సరిపోతుంది అనుకుంటోంది. మరి అభివృద్ధి ఎవరు చేస్తారు. సంపద సృష్టించకుండా సంక్షేమం చేయలేం. సంపద సృష్టించే వారిని విధ్వంసం చేసినా సంపద సృష్టి సాధ్యపడదు. వ్యాపారస్తులు, రాజకీయ కుటుంబాల మధ్యలోనే రాజకీయం నడిస్తే పరిస్థితులు ఇలాగే ఉంటాయి. ఇది మారాలి. మారాలి అంటే మనం సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే సరిపోదు. రోడ్ల మీదకు రావాలి. సమస్యలు తెలుసుకోవడం మన బాధ్యత. గిద్దలూరులో శ్రీ వెంగయ్య నాయకుడు చనిపోతే మా వాళ్లు చూసుకుంటారులే అని నేను అనుకోలేదు. మావాడు చనిపోయాడు అని భావించా. వెళ్లి నిలబడడం నా బాధ్యత అని భావించా. వైసీపీ నాయకులు దాడులు చేస్తే వారికి ఒక్కటే చెబుతున్నా 2024 నుంచి వచ్చే ఐదు సార్వత్రిక ఎన్నికల్లో మాతో పోరాటానికి సిద్ధమైతేనే మీరు మా వాళ్లను బెదిరించండి. కోటల్లోకి తీసుకువెళ్తారో, ఎక్కడకు తీసుకువెళ్తారో మీ ఇష్టం. మేము ఎంత సామరస్యంగా ఉంటామో. మమ్మల్ని మేము రక్షించుకునే వ్యవహారంలో కూడా అంబేద్కర్ రాజ్యాంగంలో ఇచ్చిన హక్కును వినియోగించుకుంటాం. మీరు వెయ్యి మంది వస్తే మేము లక్ష మంది వస్తాం. జనసేన పార్టీని తిట్టే వారు ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. మీరు మాతో 25 సంవత్సరాలు పోరాటానికి సిద్ధం కావాలి. మేము యుద్ధానికి సిద్ధం అయ్యాం. జాగ్రత్తగా మాట్లాడండి. ఉత్తరాంధ్ర కమిటీల విషయానికి వస్తే ప్రతి నియోజకవర్గ క్రియాశీలక కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అందర్నీ కలుపుకుపోయే వారు, బాధ్యత తీసుకునే వారిని గుర్తించి కమిటీల్లో చోటు ఇస్తాను" అన్నారు.

**ఉత్తరాంధ్రను సొంత జిల్లాగా చూసుకుంటానన్న సీఎం ఎక్కడ..? : నాదెండ్ల మనోహర్**

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ఉత్తరాంధ్రను సొంత జిల్లాగా చూసుకుంటానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ హామీని నిలబెట్టుకోలేకపోయారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆపారా? యువతకు ఉద్యోగాలు ఇచ్చారా? రోడ్లు బాగు చేశారా? కాలేజీలు కట్టారా? గిరిజనుల కోసం ఏమైనా చేశారా? విభజన హామీగా ఇచ్చిన ట్రైబల్ యూనివర్సిటీ ఏమైపోయిందో ఎవ్వరికీ తెలియదు. మరి ఉత్తరాంధ్రకు వైసీపీ ప్రభుత్వం చేసింది ఏంటి? జనసేన కార్యకర్తలుగా మీటన్నింటినీ ప్రజల ముందు తీసుకువెళ్లాలి. కేవలం సోషల్ మీడియాకి పరిమితం అయితే సరిపోదు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం మన దగ్గర ప్రణాళికలు ఉన్నాయి. జనసేన శ్రేణులు ఎక్కడా వెనకడుగు వేయొద్దు. ప్రతి గ్రామంలో మన జెండా ఎగరాలి. ఉమ్మడిగా కృషి చేస్తేనే పార్టీ బలపడుతుంది" అన్నారు.

**మృతి చెందిన జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం**

ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్త సింకా ప్రశాంత్ కుటుంబానికి రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు తమ్మిరెడ్డి శివశంకర్, బొలిశెట్టి సత్యనారాయణ, పాలవలస యశస్వి, పీఏసీ సభ్యులు కోన తాతారావు, పార్టీ నాయకులు గిరడా అప్పలస్వామి, వంపూరు గంగులయ్య, గడసాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులోని జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**ఒంగోలు, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ఆదేశాలు మేరకు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు సుంకర సాయిబాబా అధ్యక్షతన నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సుంకర సాయిబాబా మాట్లాడుతూ మహనీయులు పొట్టి శ్రీరాములు ఆశయాలే సాధనగా ఆయన చూపిన బాటలో ముందుకు వెళ్తామని తెలియజేసారు. ఒంగోలు జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతామని తెలియజేశారు. ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయాలే సాధనగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామని తెలియజేశారు. ప్రకాశం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి రాయపాటి అరుణ మాట్లాడుతూ మహనీయుడు పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మహిళ సమస్యల మీద పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన కార్యదర్శులు చనపతి రాంబాబు, రాయని రమేష్, కళ్యాణ్ ముత్యాల, ప్రకాశం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి అరుణ రాయపాటి మరియు మాల్యాద్రి నాయుడు, గోపి కృష్ణ, షేక్ సైదులు, పి. సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల రహదారులకు మరమ్మతులను చేపట్టాలి


### జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్



**ఎమ్మిగనూరు (జనస్వరం) :** గ్రామీణ ప్రాంతాల రహదారుకు మరమ్మతులను చేపట్టాలని డిమాండ్ చేసిన జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ సాగర్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండల పరిధిలో ఉన్న గ్రామాల రహదారులు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని అధికారులు స్పందించి వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. మండలంలో ఉండే అనేక గ్రామాల్లో రహదారులు గుంతల మయంగా మారాయని ఇలా మారడం వల్ల రహదారులో ప్రయాణించే వాహనదారులు గ్రామవాసులు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారని, జాతీయ రహదారులకు ఆనుకొని ఉన్న గ్రామాల దగ్గర ఈ సమస్య తీవ్రంగా ఉందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి త్వరలోనే రహదారుల మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

# చెరకు రైతుల బాధలను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోదు?

**- జనసేన అధినేత పవన్ కళ్యాణ్**



**అమరావతి, (జనస్వరం) :** విజయనగరం జిల్లా లచ్చయ్యపేట ఎన్.సి.ఎస్. చక్కెర కర్మాగారం దగ్గర బకాయిల కోసం నెల రోజుల నుంచి ఆందోళన చేస్తున్న రైతుల విషయంలో ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోవడం తోనే సమస్య తీవ్రమైందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గత రెండేళ్ల నుంచి ఆ కర్మాగారం నుంచి రైతులకు రావాల్సిన రూ. 16.38 కోట్ల బకాయిలను ఇప్పించేలా చూడాల్సిన పాలన యంత్రాంగం ఈ సమస్యను శాంతిభద్రతల అంశంగా చూడటం భావ్యం కాదు. మనకు తీపిని పంచే చెరకు రైతుల జీవితాల్లో చేదు నిండుతోంది. ఆందోళన చేస్తున్న రైతులు చివరకు రోడ్డెక్కి తమ బాధను అందరికీ తెలిసేలా నిరసన చేపట్టారు. ఇలాంటి తరుణంలో అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమస్యను పరిష్కరించకుండా అరెస్టులకు దిగి రైతుల్లో ఆగ్రహాన్ని పెంచారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆందోళన చేస్తున్న రైతులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతుంటే మరో వైపు రాజకీయ ఒత్తిళ్లతో పోలీసులు నలిగిపోతున్నారు. రెండేళ్ల నుంచి రావాల్సిన బకాయిలను తక్షణమే ఇప్పించాల్సిన ప్రభుత్వం జనవరిలో ఇచ్చేలా యాజమాన్యాన్ని ఒప్పిస్తామనడం రైతులను వంచించడమే. ఈ సమస్యపై రైతుల పక్షాన నిలబడాలని మా పార్టీ నాయకులకు ఇప్పటికే స్పష్టం చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా చెరకు రైతులకు రూ.90 కోట్లకు పైగా బకాయిలు గత రెండు సీజన్ల నుంచి ఉన్నాయి. రైతులకు చక్కెర కర్మాగారాల నుంచి బకాయిలు వచ్చేలా సమన్వయం చేయాల్సిన రాష్ట్ర సుగర్ కేన్ విభాగం ఏం చేస్తోంది? ప్రిన్సిపల్ సెక్రెటరీ లాంటి సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారి నేతృత్వంలో ఉండే ఈ విభాగం - చెరకు తోలిన రైతులకు 15 రోజుల్లో కర్మాగారం నుంచి డబ్బులు వచ్చేలా చూడాలని నిబంధనలు చెబుతున్నాయి. అయినా గత రెండు సీజన్ల నుంచి బకాయిలు ఉన్నాయంటే ఎలా అర్థం చేసుకోవాలి? రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా బకాయిలు ఇప్పించే అవకాశం ఉన్నా ఆ చట్టాన్ని వినియోగించకపోవడంపై సందేహాలు వస్తున్నాయి" అని ఆయన అన్నారు.

## జనసేన నాయకుల అక్రమ అరెస్టులు సరికాదు

**జనసేన నాయకులు సాయిబాబా**



**అరకు, (జనస్వరం) :** విజయనగరం జిల్లా లచ్చయ్యపేట చక్కెర కర్మాగార బాధితులకు అండగా నిలిచేందుకు వెళ్తున్న జనసేన పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు నిర్బంధించి అరెస్టు చేయడాన్ని ప్రభుత్వ కుట్రలో భాగంగానే జనసేన నాయకులను, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేస్తున్నారని, దీనిపై విశాఖ మన్యం ప్రాంతం నుండి తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ నాయకులు సాయిబాబా తీవ్రంగా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగవని మరింత ఉద్యమాలు ముందుకు వెళ్తాయని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇంతే కాకుండా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న జనసేన నాయకులను, కార్యకర్తలను నిరసనలు చేయకుండా తుంగలో తొక్కుతూ భగ్నం చేయడాన్ని తీవ్రంగా జనసేన పార్టీ ఖండిస్తున్నదని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం సమస్యలు నిరసన ద్వారా తెలియజేసేందుకు ముందుకొచ్చినటువంటి లచ్చయ్యపేట చక్కెర కర్మాగారం బాధితుల సమస్యలును తక్షణం ప్రభుత్వం స్పందిస్తూ పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందివ్వాలి

**నర్సీపట్నం జనసేన నాయకులు**



**నర్సీపట్నం, (జనస్వరం) :** విశాఖ జిల్లా నాతవరం హైస్కూల్లో విద్యార్థులకు నాణ్యత లేని మధ్యాహ్న భోజనం పెడుతున్నారని జనసేనపార్టీ నర్సీపట్నం నియోజకవర్గ కన్వీనర్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. గతవారం రోజులుగా నాణ్యత లేని భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు భోజనం చేయకుండా పారేస్తున్న విషయం తన దృష్టికి రావడంతో శుక్రవారం పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయడం జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులతో వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని గత వారంరోజులుగా ఇదే పరిస్థితి ఏర్పడిందని, నాణ్యత లేని భోజనం పెట్టడంతో విద్యార్థులు ఆ భోజనాన్ని పడేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఫలితంగా విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అదే విధంగా ఇక్కడ టీచర్ల కొరత కూడా ఉందని, తక్షణమే పూర్తిస్థాయిలో పాఠశాలలో టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జనసేన తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలి

**- అరకు జనసేన పార్టీ నాయకులు**



**అరకు, (జనస్వరం) :** అరకు మండలం సిరాగం పంచాయితీ పరిధిలో గల లాంతాంపాడు గ్రామంలో జనసేన పార్టీ నాయకులు సాయిబాబా, దూరియా, అల్లంగి రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయా గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అయితే ఆ గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడం, పాఠశాల ప్రారంభం అయినప్పటి నుండి ఉపాధ్యాయులు పాఠశాలకు రాకపోవడం వలన, చదువుకు విద్యార్థులు ఆమడ దూరంలో ఉంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు జనసేన పార్టీ దృష్టికి తీసుకురావడం జరిగింది. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించినప్పటికీ, రెండు నెలలు విధులు నిర్వర్తించి అనంతరం మరొక పాఠశాలకు వెళ్ళిపోతామని, కేవలం డిప్యుటేషన్ మీద విద్యాశాఖ అధికారులు పంపించారని విద్యార్థుల తల్లిదండ్రులు జనసేన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు సాయిబాబా, దూరియా, అల్లంగి రామకృష్ణ మాట్లాడుతూ ఈ సమస్యను మా సమస్యగా తీసుకొని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని గిరిజనులతో చెప్పారు. ఇంత సమస్యతో విద్యార్థులు చదువుకు ఆమడదూరంలో ఉంటే ఈ సమస్య ప్రభుత్వాన్ని కనిపించట్లేదా అని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇదేనా వైయస్సార్ ప్రభుత్వం నైజమని, ఇటువంటి ధోరణి వ్యవహరిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రతి ఒక గిరిజనులు బుద్ధి చెప్పాలని వారితో సూచించారు. అనంతరం మూతబడిన పాఠశాల వద్దకు వెళ్లి విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు జనసేన ఆధ్వర్యంలో పూరిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ద్వారా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న ఓ గిరిజన తల్లి బిడ్డను జనసేన పార్టీ పరామర్శించి, అనంతరం పంచాయతీ హెడ్ క్వార్టర్ సచివాలయానికి వెళ్లి అధికారుల దృష్టికి ఆయా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను వినతి పత్రం ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ



**హిందూపురం, (జనస్వరం) :** హిందూపురం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో లేపాక్షి మండలంలో క్రియాశీలక సభ్యత్వం చేయించుకున్న 200 మంది జనసైనికులకు హిందూపురం ఇంచార్జ్ ఆకుల ఉమేష్ చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కిట్లను అందించారు. సభ్యత్వ నమోదు కిట్లలో 5 లక్షల ఇన్సూరెన్స్ బాండ్ల లతో పాటు పార్టీ గుర్తింపు కార్డు, జనసేన పార్టీ సిద్ధాంతాలతో కూడిన బుక్ లు ఉంటాయని, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం కోసం క్రియాశీలక సభ్యత్వం తీసుకొన్న ప్రతి జనసైనికుడు కృషి చేయాలని ఇంచార్జ్ ఆకుల ఉమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కొల్లకుంట శేఖర్, చక్రవర్తి, లోకేష్, నరేష్, శ్రీనివాసులు, మునీర్, నాగభూషన్, సీఎం నరేష్, శివకుమార్, అభిలాష్, సంతోష్, బాలాజి, అఖిల్, అల్లాబకాష్, చంద్రశేఖర్, సాయి, ఓబులేసు, మరియు లేపాక్షి మండల జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధైర్యపడకండి... అండగా ఉంటాం

**జనసేన పార్టీ పిఠాపురం ఇంచార్జీ మాకినీడి శేషుకుమారి**



**పిఠాపురం, (జనస్వరం) :** తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం మండలం కోలంక గ్రామంలో జనసేనపార్టీ కార్యకర్త శ్రీపతి అప్పారావు (27) ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పిఠాపురం జనసేనపార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి కోలంక గ్రామానికి వెళ్ళి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి, కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటానని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం రూరల్ కమిటీ ప్రధాన కార్యదర్శి అడపా శివరామకృష్ణ, ఉపాధ్యక్షులు వాకపల్లి సూర్య ప్రకాష్, కొండపల్లి శివ, కోలంక ఎంపీటీసీ అభ్యర్థి కేతినీడి గౌరీ నాగలక్ష్మి, కర్రిరెడ్డి రాజు, సంధ్యాల నాగబాబు, కేతినీడి అర్జున్న, గణేష్, చిట్టిబాబు, దేశెట్టి బుజ్జి, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి భారీ చేరికలు



**ఏలూరు, (జనస్వరం) :** పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు నియోజక వర్గంలో 200 మంది యువకులు జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాం తాలు నచ్చి పవన్ కళ్యాణ్‌తో కలిసి నడవడానికి ఇష్టపడి జనసేన పార్టీలోకి చేరారు. ఏలూరు నియోజకవర్గ ఇంఛార్జ్ రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ ఇంఛార్జ్ రెడ్డి అప్పలనాయుడు మాట్లా డుతూ జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి ఇంత మంది యువకులు పార్టీలోకి చేరడం శుభపరిణామన్నారు. పార్టీలోకి చేరిన యువకులు మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడే పవన్ కళ్యాణ్‌ని జనసేనపార్టీ అధికారంలో నిలబెట్టడానికి తమ వంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన యువకులు తెలిపారు. భవిష్యత్తో జనసేన పార్టీ చేసే ప్రతి కార్యక్రమానికి ముందుండి నడిపించి కార్యక్రమాలు చేసి విజయవంతం చేస్తామని యువత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు కాశీ నరేష్ మండల అధ్యక్షుడు వీరంకి పండు, జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా శ్రీనివాస్, యూత్ వైస్ ప్రెసిడెంట్ జానపద తేజ ప్రవీణ్ ఫ్యాన్స్ పెసిడెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సమస్యలను పరిష్కరించండి

## వీఎంసీ అధికారులకు వినతిపత్రం అందజేసిన జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక పశ్చిమ నియోజక వర్గంలో ప్రధాన రహదారి చిట్టినగర్ నుండి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు రోడ్డు పూర్తిగా పాడైపోయి అధ్వాన్న స్థితిలో ఉన్నది అనేక సందర్భాల్లో అధికారులు కూడా ఈ అంశాన్ని తెలియజేసిన ఇంత వరకు కనీస మరమ్మతులు కూడా నోదుకోలేదని వీఎంసీ అధికారులకు జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్ వినతిపత్రం అందజేశారు. తమరు ఈ ప్రధాన రహదారిని పరిశీలించి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించలని కోరారు. విలువైన కార్పొరేషన్ స్థలాలను ఫౌండేషన్ పేరిట మంజూరు చేయవద్దని కోరారు. ఎర్రకట్ట వద్ద గల పార్క్ స్థలంలో వెల్లంపల్లి ఫౌండేషన్ పేరుతో కమ్యూనిటీ హాల్ నిర్మించారు. దీనికి కార్పొరేషన్ వారు ఎస్టిమేషన్ గాని, నిర్మించుటకు అనుమతులు గాని, ఇంజినీరింగ్ విభాగం అనుమతులు గాని, లేవని చెబుతున్నారన్నారు. కావున తమరు దయవుంచి ఈ అంశాన్ని కూడా పరిశీలించాలని కోరారు.
ఇక్కడ ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్‌కు వీఎంసీ వారి పేరును జత చేస్తూ అంబేద్కర్ పేరును లేదా బాబు జగ్జీవన్ రామ్ పేరును నామకరణం చేయాలని కోరారు. పశ్చిమ నియోజకవర్గం లోని అనేక ప్రాంతాల్లో చిన్నపాటి వర్షానికి ముంపునకు గురవుతున్నాయనిచ అందుకు పరిష్కార దిశగా అవుట్ ఫోలో డ్రాయిన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కూడా ప్రారంభించి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. పేద సామాన్య వర్గాల కలయిన సొంత ఇళ్లను టిడ్కో పథకం ద్వారా ప్రభుత్వాలు సాకారం చేసే దిశగా ముందుకు వెళుతున్నాయన్నారు. జక్కంపూడి ప్రాంతంలో నిర్మించిన ఇళ్లను తక్షణమే పూర్తిచేసి లబ్ధిదారులకు కేటాయించేలా తమ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలోకి పలువురు యువకులు చేరికలు




విశాఖపట్నం, (జనస్వరం) : విశాఖపట్నంలో 81వ వార్డులో విద్యావేత్త చరకం పార్వతి ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి జనసేనపార్టీలో చేరినట్టు పార్వతి తెలిపారు. 81వార్డులో విద్యావేత్తగా తనకు జనంతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నాయని ఆ వార్డు ప్రజల సమస్యలపై అవగాహన ఉందని వారికి సేవచేయడానికి సిద్దమై, జీవీఎంసీ ఉపఎన్నికలలో పోటే చేయుచున్నానన్నారు. జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలే తనను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణ నియోజకవర్గం పార్టీ నేత పందిరి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో పార్వతీతో పాటు యువకులు 20 మందికి పైగా పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు వన్నెంరెడ్డి సతీష్ కుమార్, బీసెట్టి గోపికృష్ణ, గరికిన రవి, మూగి శ్రీనివాస్, యర్రంశెట్టి సురేష్ కుమార్, తేతల వీరేంద్ర రెడ్డి జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి జనసేనలోకి భారీగా వలసలు



**పిఠాపురం, (జనస్వరం) :** తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి ఆధ్వర్యంలో గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో అడబాల వీర్రాజు, దాసం కొండబాబు మరియు తాటిపర్తి జనసైనికుల కృషి ఫలితంగా వైసీపీ నాయకులు అమరాది రామకృష్ణ (వల్లీ), ఆయన అనుచరగణం ఇంచుమించు 50 మందికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాకినీడి శేషుకుమారి మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆదర్శాలకు అనుకూలంగా మేము సైతం మీ బాటలో అడుగు వేస్తామని తాటిపర్తి నాయకులు, యువకులు ముందుకు వచ్చారు. ఇలాగే మన జనసైనికులు ప్రతి ఒక్కరు పనిచేసి జనసేన పార్టీకి బలంగా నిలబడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మొగిలి అప్పారావు, అడబాల వీర్రాజు, దాసం కొండబాబు, అడపా నూకరాజు, రంపం సత్తిబాబు, అమరాది వల్లీ రామకృష్ణ, రత్నం సత్తిబాబు, గారపాటి చంటి బాబు, గోకరకొండ బుజ్జి, నక్క ప్రసాదరావు, దాసం మణికంఠ, అమలకంటి శ్రీను, ఆకుల వెంకన్న, పంతం స్వామి, పంతం విష్ణు, మాదేపల్లి కృష్ణ, గారపాటి సత్తి బాబు, ఎస్. అప్పారావు, కోన రాధాకృష్ణ, కరెడ్ల పెద్ద కాపు, అడబాలా శివ, మొయిళ్ళ సత్యనారాయణ, ఎర్ర సతీష్, గొల్లపల్లి కృష్ణార్జున, మొయిళ్ళ శివగంగ, నక్క నారాయణ మూర్తి, కొవ్వూరి మణికంఠ, తాటిపర్తి జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - **9642067900**
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay
UPI id : janaswaram@ybl